# ప్రజా వాయిస్

PRAJA VOICE
ఇది ప్రజల గొంతుక

/ PRAJA VOICE

సంపుటి: 02 | సంచిక: 14 | ఎడిటర్: మేనం శ్యామ్ | ఆదివారం 02-08-2026 | పేజీలు: 10





## సిరా చుక్క

కష్టాల్లో చేయూతనిచ్చే నీడ,
కన్నీళ్లలో చిరునవ్వు నింపే తోడు.
విజయంలో చప్పట్లు కొట్టి,
ఓటమిలో ధైర్యం చెప్పేవాడు
నిజమైన స్నేహితుడు.
ఇకచెడు స్నేహితుడు
అవసరానికి దగ్గరవుతాడు,
అవసరం తీరగానే దూరమవుతాడు.
మంచి దారి చూపకుండా,
తప్పుదారిలో నడిపిస్తాడు.. గుర్తుంచుకో.
స్నేహితుల సంఖ్య గొప్పది కాదు,
వారి మనసు గొప్పది.
నీ ఎదుగుదలను కోరేవారే నిజమైన స్నేహితులు,
నీ పతనాన్ని చూసి సంతోషించేవారు కాదు.
ఈ స్నేహితుల దినోత్సవం సందర్భంగా...
మంచి స్నేహాన్ని కాపాడుకుందాం,
చెడు స్నేహానికి దూరంగా ఉందాం,
ఎందుకంటే..."
జీవితాన్ని మార్చేది కాలం మాత్రమే కాదు...
మంచి స్నేహితులు కూడా!

– హ్యాపీ ఫ్రెండ్‌షిప్ డే! ..
అరుణ్ రెడ్డి పన్నాల ..
వికారాబాద్ జిల్లా బ్యూరో.




## పెట్టుబడుల వేటలో సీఎం రేవంత్..

# 20 రోజుల విదేశీ పర్యటన

- ఆగస్టు 20 నుంచి అమెరికా, యూకే సహా పలు దేశాల్లో పర్యటన
- ఐటీ, ఏఐ, సెమీకండక్టర్లు, ఫార్మా రంగాల్లో పెట్టుబడులపై దృష్టి
- గ్లోబల్ కంపెనీలు, పెట్టుబడి దారులతో కీలక సమావేశాలు
- పర్యటన అనంతరం సెప్టెంబర్ మూడో వారంలో అసెంబ్లీ సమావేశాల అవకాశం



**ప్రజా వాయిస్, హైదరాబాద్:** తెలంగాణకు భారీ పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరో కీలక విదేశీ పర్యటనకు సిద్ధమవుతున్నారు. ఆగస్టు 20 నుంచి సెప్టెంబర్ 8 వరకు దాదాపు 20 రోజుల పాటు అమెరికా, యునైటెడ్ కింగ్‌డమ్ (యూకే)తో పాటు మరికొన్ని దేశాల్లో పర్యటించేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తోంది. ఈ పర్యటనలో ప్రపంచ స్థాయి కంపెనీలు, అంతర్జాతీయ పెట్టుబడిదారులు, ప్రవాస భారతీయులతో సీఎం కీలక సమావేశాలు నిర్వహించనున్నారు.

**పెట్టుబడులే ప్రధాన లక్ష్యం...**

ఈ విదేశీ పర్యటనలో ఐటీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), డేటా సెంటర్లు, సెమీకండక్టర్లు, ఎలక్ట్రానిక్స్ తయారీ, ఫార్మా, లైఫ్ సైన్సెస్, గ్రీన్ ఎనర్జీ, ఏరోస్పేస్, డిఫెన్స్ తయారీ వంటి వ్యూహాత్మక రంగాల్లో తెలంగాణకు పెట్టుబడులు రప్పించేందుకు సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా చర్చలు జరపనున్నారు.

**గ్లోబల్ కంపెనీలతో భేటీలు..**

అమెరికాలో చిప్ తయారీ, క్లౌడ్ కంప్యూటింగ్, ఏఐ రంగాల్లో అగ్రగామి సంస్థల ప్రతినిధులతో సమావేశాలు జరగనున్నాయి. అలాగే లండన్‌లో గ్లోబల్ ఫైనాన్షియల్ ఇన్వెస్టర్లు, ప్రముఖ విద్యా సంస్థల ప్రతినిధులతో భేటీ అయ్యే అవకాశాలు ఉన్నాయి. తెలంగాణలో కొత్త పరిశ్రమలు, ఉపాధి అవకాశాల కల్పనపై ప్రధానంగా చర్చలు జరగనున్నట్లు సమాచారం.

**ఎంవోయూల అమలుపై సమీక్ష...**

గత విదేశీ పర్యటనల్లో కుదిరిన అవగాహన ఒప్పందాల (ఎంవోయూలు) అమలు పురోగతిని సీఎం సమీక్షించే అవకాశం ఉంది. ఇప్పటికే రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టిన, కొత్తగా పెట్టుబడులపై ఆసక్తి చూపుతున్న అంతర్జాతీయ సంస్థలతో సమావేశమై మరిన్ని ప్రాజెక్టులను తెలంగాణకు తీసుకురావడంపై దృష్టి సారించనున్నారు. తెలంగాణ రైజింగ్–2047 విజన్, ఫ్యూచర్ సిటీ, గ్లోబల్ కెపాసిటీ సెంటర్లు (జీసీసీలు), స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాలను కూడా పెట్టుబడిదారులకు వివరించనున్నారు.

**అసెంబ్లీ సమావేశాలపై కసరత్తు...**

ముఖ్యమంత్రి విదేశీ పర్యటన నేపథ్యంలో రాష్ట్ర రాజకీయ షెడ్యూల్‌పైనా ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. చట్టసభల్లో పోటీ చేసే కనీస వయోపరిమితిని 21 ఏళ్లకు తగ్గించాలని కేంద్రాన్ని కోరుతూ ఆగస్టు మధ్యలో ప్రత్యేక

మిగతా 2లో

## ధరణి భూ అక్రమాలపై

# ఉక్కుపాదం..

- ఫాస్ట్‌ట్రాక్ విచారణ: పొంగులేటి
- ధరణి నుంచి భూభారతి వరకు అన్ని లావాదేవీలపై సమగ్ర విచారణ
- భూములు కాజేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిక
- ప్రతి సర్వే నంబర్‌కు 'భూధార్' ప్రత్యేక గుర్తింపు సంఖ్య
- ఇందిరమ్మ ఇళ్ల బిల్లుల చెల్లింపులు ఆగవని మంత్రి హామీ



**ప్రజా వాయిస్, హైదరాబాద్:** గత ప్రభుత్వ హయాంలో ధరణి పోర్టల్ వేదికగా జరిగిన భూ అక్రమాలపై రాష్ట్ర ప్రభుత్వం తీవ్రస్థాయిలో దృష్టి సారించిందని రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. త్వరలోనే ఫాస్ట్‌ట్రాక్ విచారణ చేపట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. విలేకరులతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మంత్రి పలు కీలక అంశాలను వెల్లడించారు.

**ధరణి లావాదేవీలపై సమగ్ర విచారణ...**

ధరణి నుంచి ప్రస్తుతం అమల్లో ఉన్న భూభారతి వ్యవస్థ వరకు జరిగిన ప్రతి భూ లావాదేవీపై సమగ్ర విచారణ చేపడతామని మంత్రి తెలిపారు. పేదల భూములను కాజేసిన ఎంతటి వ్యక్తులైనా వదిలిపెట్టబోమని హెచ్చరించారు. భూ అక్రమాలకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.

**'భూధార్' సంఖ్యల కేటాయింపు...**


ప్రభుత్వం కొత్తగా ఒక్క అంగుళం భూమిని కూడా నిషేధిత జాబితాలో చేర్చలేదని

మిగతా 2లో

## హైదరాబాద్ మెట్రోలో తొలిసారి గ్రీన్ ఛానెల్

- 25 నిమిషాల్లో అవయవాల తరలింపు
- గచ్చిబౌలి కేర్ ఆస్పత్రి నుంచి కిమ్స్‌కు గుండె, ఊపిరితిత్తుల రవాణా
- 14 కిలోమీటర్లు.. 13 మెట్రో స్టేషన్లు.. కేవలం 25 నిమిషాల్లో ప్రయాణం
- సమయానికి చేరిన అవయవాలతో విజయవంతమైన మార్పిడి శస్త్రచికిత్స
- అత్యవసర వైద్య సేవలకు పూర్తి సహకారం అందిస్తామని మెట్రో అధికారుల హామీ

2లో



## భద్రాచలం వద్ద ఉద్ధృతంగా గోదావరి

## మూడో ప్రమాద హెచ్చరిక జారీ

- భద్రాచలం వద్ద 55 అడుగులకు చేరిన గోదావరి నీటిమట్టం
- ఎగువ నుంచి 15 లక్షల క్యూసెక్కుల వరద ప్రవాహం
- పర్ణశాల, పలు రహదారులు జలదిగ్బంధంలో చిక్కుకున్న పరిస్థితి
- రాష్ట్రవ్యాప్తంగా 96 మండలాల్లో అతి భారీ వర్షపాతం నమోదు

2లో



## ఆపరేషన్ ముస్కాన్–XII విజయవంతం

- నెల రోజుల ప్రత్యేక డ్రైవ్ నిర్వహించిన సైబరాబాద్ పోలీసులు
- మొత్తం 664 మంది చిన్నారులను రక్షించిన ప్రత్యేక బృందాలు
- తెలంగాణకు చెందిన 162 మంది, ఇతర రాష్ట్రాల 502 మంది చిన్నారుల గుర్తింపు
- బాల కార్మికులు, భిక్షాటన, ప్రమాదకర పరిస్థితుల్లో ఉన్న చిన్నారులకు రక్షణ

2లో



## హైదరాబాద్‌కు మరో గుడ్‌న్యూస్..

# కొత్తగా 3 స్కైవాక్‌ల నిర్మాణం

- ట్రాఫిక్ రద్దీ తగ్గించేందుకు హెచ్‌ఎండీఏ ప్రతిపాదనలు
- ఎల్‌బీనగర్, దిల్‌సుఖ్‌నగర్, ఐకియా జంక్షన్‌లలో కొత్త స్కైవాక్‌లు
- ఎస్కలేటర్లు, లిఫ్టులు, కవర్డ్ వాక్‌వేలతో ఆధునిక సౌకర్యాలు
- పాదచారుల భద్రత, ట్రాఫిక్ నియంత్రణకు ప్రాధాన్యం



**ప్రజా వాయిస్, హైదరాబాద్:** హైదరాబాద్ నగరవాసులకు మరో గుడ్‌న్యూస్. నగరంలో పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీని తగ్గించడంతో పాటు పాదచారుల భద్రతను మెరుగుపర్చేందుకు హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (హెచ్ఎండీఏ) ఆధ్వర్యంలోని యూనిఫైడ్ మెట్రోపాలిటన్ ట్రాన్స్‌పోర్ట్ అథారిటీ (యూఎంటీఏ) మరో మూడు ఆధునిక స్కైవాక్‌ల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేసింది.

**మూడు కీలక ప్రాంతాల్లో స్కైవాక్‌లు...**

ఎల్‌బీనగర్, దిల్‌సుఖ్‌నగర్, ఐటీ కారిడార్‌లోని ఐకియా జంక్షన్ ప్రాంతాల్లో కొత్త స్కైవాక్‌లను నిర్మించేందుకు అధికారులు ప్రణాళికలు రూపొందించారు. ఈ ప్రాంతాల్లో ప్రతిరోజూ లక్షలాది వాహనాలు, వేలాది మంది పాదచారులు రాకపోకలు సాగిస్తుండటంతో సురక్షిత రవాణా కోసం ఈ ప్రాజెక్టులను చేపడుతున్నారు.

**ఉప్పల్ తర్వాత మరో అడుగు...**

ఇప్పటికే ఉప్పల్‌లో నిర్మించిన 360 డిగ్రీల ఎలివేటెడ్ స్కైవాక్‌కు ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. మెహదీపట్నం స్కైవాక్ ప్రారంభానికి సిద్ధంగా ఉండగా, సికింద్రాబాద్, జేఎన్‌టీయూ జంక్షన్‌లలో నిర్మాణ పనులు కూడా త్వరలో ప్రారంభం కానున్నాయి.

మిగతా 2లో

## 7 వేల మంది విద్యార్థులకు 'హెచ్‌ఐవీ' ప్రచారం ఫేక్

- కర్ణాటక ప్రభుత్వ స్పష్టీకరణ
- సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వార్తలను ఖండించిన అధికారులు
- కాలేజీల్లో హెచ్‌ఐవీ పరీక్షలు తప్పనిసరి చేశారన్న ప్రచారం కూడా అవాస్తవమే
- ప్రతి ఏడాది 11 నుంచి 12 వేల కొత్త హెచ్‌ఐవీ కేసులు నమోదవుతున్నట్లు వెల్లడి
- తప్పుడు ప్రచారాలు చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరిక




2లో

# ఫేస్‌బుక్ పరిచయాలతో మహిళల వేధింపులు

- ఎస్సై శ్రీకాంత్ అరెస్ట్
- సోషల్ మీడియా ద్వారా మహిళలతో పరిచయాలు పెంచుకున్న ఎస్సై
- లైంగిక వేధింపులు, బెదిరింపులు, డబ్బుల వసూళ్ల ఆరోపణలు
- నాలుగు నెలలు పరారీలో ఉన్న నిందితుడు నిజామాబాద్‌లో అరెస్ట్
- కోర్టు 14 రోజుల రిమాండ్ విధింపు.. మరో కేసు కూడా వెలుగులోకి



**ప్రజా వాయిస్, హనుమకొండ:** సమాజానికి రక్షణ కల్పించాల్సిన ఓ పోలీసు అధికారి సోషల్ మీడియాను అడ్డాగా మార్చుకుని మహిళలను లక్ష్యంగా చేసుకున్న ఘటన హనుమకొండలో వెలుగుచూసింది. ఫేస్‌బుక్ ద్వారా మహిళలతో పరిచయం పెంచుకుని లైంగిక వేధింపులు, బెదిరింపులు, డబ్బుల వసూళ్లకు పాల్పడిన సబ్ ఇన్‌స్పెక్టర్ కదిరే శ్రీకాంత్‌ను హనుమకొండ సుబేదారి పోలీసులు అరెస్ట్ చేశారు. కోర్టులో హాజరుపరచగా న్యాయస్థానం అతడికి 14 రోజుల రిమాండ్ విధించింది.

**ఫేస్‌బుక్ పరిచయమే ఉచ్చుగా...**

రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలానికి చెందిన కదిరే శ్రీకాంత్ 2014 బ్యాచ్‌కు చెందిన సబ్ ఇన్‌స్పెక్టర్. వివాహితుడైన అతడు సోషల్ మీడియా ద్వారా మహిళలకు ఫ్రెండ్ రిక్వెస్టులు పంపించి పరిచయాలు పెంచుకునేవాడని పోలీసులు తెలిపారు. 2025లో ఫేస్‌బుక్ ద్వారా ఓ మహిళతో పరిచయం ఏర్పరచుకుని, ఆమె వ్యక్తిగత పరిస్థితులను ఆసరాగా చేసుకుని లైంగిక వేధింపులకు పాల్పడినట్లు దర్యాప్తులో తేలింది.

**ఫొటోలు, వీడియో కాల్స్‌తో బెదిరింపులు...**

బాధితురాలి వ్యక్తిగత ఫొటోలు, వీడియో కాల్స్‌ను అడ్డంగా పెట్టుకుని డబ్బులు డిమాండ్ చేయడం, ఇచ్చిన డబ్బులు తిరిగి అడిగితే చంపేస్తానంటూ బెదిరించినట్లు పోలీసులు వెల్లడించారు. దీంతో బాధితురాలు సుబేదారి పోలీసులను ఆశ్రయించగా కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

**నాలుగు నెలలు పరారీలో...**

కేసు నమోదైన తర్వాత అరెస్ట్ భయంతో శ్రీకాంత్ పరారయ్యాడు. గోవా, హైదరాబాద్, నిజామాబాద్ ప్రాంతాల్లో సంచరిస్తూ నాలుగు నెలల పాటు పోలీసులకు చిక్కకుండా తప్పించుకున్నాడు. గుర్తించకుండా ఉండేందుకు సిమ్ కార్డులు ధ్వంసం చేసి, కేవలం వై-ఫై ద్వారానే కమ్యూనికేషన్ కొనసాగించినట్లు పోలీసులు తెలిపారు. సాంకేతిక ఆధారాలు, విశ్వసనీయ సమాచారంతో అతడిని నిజామాబాద్‌లో అరెస్ట్ చేసినట్లు సుబేదారి సీఐ రంజిత్‌కుమార్ వెల్లడించారు.

**మరో కేసు కూడా వెలుగులోకి...**

దర్యాప్తులో భాగంగా హైదరాబాద్‌కు చెందిన మరో యువతిని పెళ్లి చేసుకుంటానని నమ్మించి మోసం చేసి లైంగికంగా వేధించిన కేసు కూడా జగిత్యాల టౌన్ పోలీస్ స్టేషన్‌లో నమోదై ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. సోషల్ మీడియా పరిచయాల విషయంలో మహిళలు అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పదంగా ప్రవర్తించే వ్యక్తులపై వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు.

# 7 వేల మంది విద్యార్థులకు 'హెచ్‌ఐవీ' ప్రచారం ఫేక్

**ప్రజా వాయిస్, బెంగళూరు:** కర్ణాటకలో 7 వేల మంది విద్యార్థులు హెచ్‌ఐవీ బారిన పడ్డారంటూ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ప్రచారాన్ని కర్ణాటక ప్రభుత్వం తీవ్రంగా ఖండించింది. ఈ వార్తల్లో ఎలాంటి నిజం లేదని, ప్రజలను తప్పుదోవ పట్టించేలా తప్పుడు ప్రచారం జరుగుతోందని కర్ణాటక స్టేట్ ఎయిడ్స్ ప్రివెన్షన్ సొసైటీ (కేఎస్ఏపీఎస్) స్పష్టం చేసింది.

**విద్యార్థుల వారీగా గణాంకాలు లేవు...**

విద్యార్థులు, గృహిణులు లేదా ఇతర వర్గాల వారీగా హెచ్‌ఐవీ బాధితుల వివరాలను ప్రభుత్వం నిర్వహించదని కేఎస్ఏపీఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ పద్మ బసవంతప్ప తెలిపారు. అందువల్ల 7 వేల మంది విద్యార్థులకు హెచ్‌ఐవీ సోకిందనే ప్రచారానికి ఎలాంటి ఆధారాలు లేవని స్పష్టం చేశారు. 2004 నుంచి 18 నుంచి 35 ఏళ్ల మధ్య వయస్సు గల వారిలో మొత్తం సుమారు 39 వేల హెచ్‌ఐవీ కేసులు మాత్రమే నమోదయ్యాయని తెలిపారు.

**హెచ్‌ఐవీ పరీక్షలు స్వచ్ఛందమే...**

కర్ణాటకలోని కాలేజీల్లో హెచ్‌ఐవీ పరీక్షలు తప్పనిసరి చేశారన్న వార్తలను కూడా అధికారులు పూర్తిగా ఖండించారు. హెచ్‌ఐవీ అండ్ ఎయిడ్స్ (ప్రివెన్షన్ అండ్ కంట్రోల్) చట్టం–2017 ప్రకారం వ్యక్తి సమ్మతి లేకుండా హెచ్‌ఐవీ పరీక్షలు నిర్వహించడం చట్టవిరుద్ధమని పేర్కొన్నారు. ప్రస్తుతం కాలేజీలు, పరిశ్రమలు, ఐటీ కంపెనీలు, పోలీస్ శాఖ, వైద్య విద్యా సంస్థల్లో అవగాహన కార్యక్రమాలు మాత్రమే నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

**ప్రతి ఏడాది 11–12 వేల కొత్త కేసులు...**

రాష్ట్రంలో ప్రతి ఏడాది సుమారు 11 వేల నుంచి 12 వేల కొత్త హెచ్‌ఐవీ కేసులు నమోదవుతున్నాయని అధికారులు వెల్లడించారు. అలాగే సుమారు 56 వేల మందికి తమకు హెచ్‌ఐవీ ఉందనే విషయం తెలియకపోవచ్చని అంచనా వేశారు. అందుకే ప్రజలు స్వచ్ఛందంగా పరీక్షలు చేయించుకుని అవగాహన పెంచుకోవాలని సూచించారు.

**'బ్రేక్ ఫ్రీ' యాప్ అందుబాటులో...**

హెచ్‌ఐవీ ప్రమాదాన్ని స్వయంగా అంచనా వేసుకునేందుకు 'బ్రేక్ ఫ్రీ' మొబైల్ యాప్‌ను అందుబాటులో ఉంచినట్లు అధికారులు తెలిపారు. అవసరమైతే సమీపంలోని ఇంటిగ్రేటెడ్ కౌన్సెలింగ్ అండ్ టెస్టింగ్ సెంటర్ (ఐసీటీసీ)లో స్వచ్ఛందంగా పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ప్రస్తుతం రాష్ట్రంలో సుమారు 23 వేల మంది ఉచిత చికిత్స పొందుతున్నారని, వారిలో 96 శాతం మందిలో వైరల్ సప్రెషన్ సాధ్యమైందని వెల్లడించారు.

**తప్పుడు ప్రచారాలపై హెచ్చరిక..**

.సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేయడం వల్ల ప్రజల్లో అనవసర భయాందోళనలు నెలకొంటున్నాయని అధికారులు పేర్కొన్నారు. హెచ్‌ఐవీకి సంబంధించిన సమాచారాన్ని అధికారిక సంస్థల నుంచే ధృవీకరించుకోవాలని సూచిస్తూ, ఉద్దేశపూర్వకంగా తప్పుడు ప్రచారం చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# పెట్టుబడుల వేటలో సీఎం రేవంత్.. 20 రోజుల విదేశీ పర్యటన

మొదటి పేజీ తరువాయి

అసెంబ్లీ సమావేశం నిర్వహించే అవకాశం ఉంది. అలాగే వర్షాకాల అసెంబ్లీ సమావేశాలను సెప్టెంబర్ మూడో వారంలో నిర్వహించే దిశగా ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. విదేశీ పర్యటన ముగించుకుని సీఎం రాష్ట్రానికి తిరిగి వచ్చిన అనంతరం సమావేశాలు నిర్వహించే అవకాశం ఉన్నట్లు అధికార వర్గాలు చెబుతున్నాయి.

# హైదరాబాద్ మెట్రోలో తొలిసారి గ్రీన్ ఛానెల్

**ప్రజా వాయిస్, హైదరాబాద్:** అత్యవసర వైద్య సేవల్లో హైదరాబాద్ మెట్రో మరోసారి కీలక పాత్ర పోషించింది. తొలిసారిగా మెట్రో రైలులో ప్రత్యేక గ్రీన్ ఛానెల్ ఏర్పాటు చేసి గచ్చిబౌలిలోని కేర్ ఆస్పత్రి నుంచి సికింద్రాబాద్‌లోని కిమ్స్ ఆస్పత్రికి గుండె, ఊపిరితిత్తులను కేవలం 25 నిమిషాల్లో సురక్షితంగా తరలించింది. దీంతో అవయవ మార్పిడికి అత్యంత కీలకమైన సమయం ఆదా కావడంతో వైద్యులు విజయవంతంగా శస్త్రచికిత్స పూర్తి చేశారు.

**ప్రత్యేక గ్రీన్ ఛానెల్ ఏర్పాటు...**

నగర ట్రాఫిక్‌ను దృష్టిలో ఉంచుకుని హైదరాబాద్ మెట్రో అధికారులు, ఎల్‌అండ్‌టీ మెట్రో, వైద్య బృందం సమన్వయంతో ప్రత్యేక గ్రీన్ ఛానెల్ ఏర్పాటు చేశారు. రాయదుర్గం మెట్రో స్టేషన్ నుంచి ఉదయం 11:40 గంటలకు అవయవాలతో బయలుదేరిన మెడికల్ టీమ్ 14 కిలోమీటర్ల దూరంలోని 13 మెట్రో స్టేషన్లను దాటుకుని మధ్యాహ్నం 12:05 గంటలకు రసూల్‌పురా మెట్రో స్టేషన్‌కు చేరుకుంది.

**సమయానికి చేరిన అవయవాలు...**

రసూల్‌పురా మెట్రో స్టేషన్ వద్ద ముందుగానే సిద్ధంగా ఉంచిన అంబులెన్స్ ద్వారా గుండె, ఊపిరితిత్తులను సికింద్రాబాద్ మినిస్టర్ రోడ్డులోని కిమ్స్ ఆస్పత్రికి వేగంగా తరలించారు. సమయానికి అవయవాలు అందడంతో వైద్యులు అవయవ మార్పిడి శస్త్రచికిత్సను విజయవంతంగా పూర్తి చేశారు.

**ప్రతి నిమిషం అమూల్యం...**

అవయవ మార్పిడి వంటి అత్యవసర వైద్య చికిత్సల్లో ప్రతి నిమిషం ఎంతో కీలకమని అధికారులు తెలిపారు. ట్రాఫిక్‌కు అతీతంగా వేగవంతమైన రవాణా అందించడంలో మెట్రో కీలక వేదికగా మారిందని పేర్కొన్నారు. గతంలోనూ గ్రీన్ ఛానెల్ ద్వారా అవయవాల తరలింపునకు సహకరించిన హైదరాబాద్ మెట్రో, ఇప్పుడు మెట్రో రైలులోనే ఈ సేవను అందించి మరోసారి తన సామాజిక బాధ్యతను చాటుకుంది.

**అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు...**

ఈ విజయవంతమైన ఆపరేషన్‌లో సహకరించిన హైదరాబాద్ మెట్రో అధికారులు, ఎల్‌అండ్‌టీ మెట్రో సిబ్బంది, వైద్య బృందం, ట్రాఫిక్ పోలీసులు, అంబులెన్స్ సిబ్బందికి ఆస్పత్రి వర్గాలు, బాధితుల కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులోనూ ప్రాణాలను కాపాడే అత్యవసర వైద్య సేవలకు పూర్తి సహకారం అందిస్తామని మెట్రో అధికారులు స్పష్టం చేశారు.

# హఫీజ్‌పేట్ మ్యాన్‌హోల్ ఘటన..

## మూడో రోజూ కొనసాగుతున్న బాలయ్య మృతదేహం గాలింపు

- 450 మంది జీహెచ్‌ఎంసీ, ఎస్‌డీఆర్ఎఫ్, అగ్నిమాపక సిబ్బందితో విస్తృత గాలింపు
- మియాపూర్ నుంచి ముత్తంగి వరకు రోబోటిక్ టెక్నాలజీతో అన్వేషణ
- బాలయ్య నాలాలో పడ్డాడా? అన్న కోణంలోనూ పోలీసుల దర్యాప్తు
- గాలింపు చర్యలతో ఐదేళ్లుగా పేరుకుపోయిన నాలాల శుభ్రత



**ప్రజా వాయిస్, హైదరాబాద్:** హైదరాబాద్‌లోని హఫీజ్‌పేట్ వైశాలీనగర్‌లో మ్యాన్‌హోల్‌లో పడి అదృశ్యమైన బాలయ్య అనే వృద్ధుడి కోసం మూడో రోజూ భారీ స్థాయిలో గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. జీహెచ్ఎంసీ, ఎస్‌డీఆర్ఎఫ్, అగ్నిమాపక శాఖ సిబ్బందితో పాటు వివిధ విభాగాల అధికారులు రంగంలోకి దిగి మృతదేహం కోసం విస్తృతంగా అన్వేషిస్తున్నారు.

**450 మంది సిబ్బందితో గాలింపు...**

వృద్ధుడి ఆచూకీ కోసం సుమారు 450 మంది జీహెచ్ఎంసీ, ఎస్‌డీఆర్ఎఫ్, అగ్నిమాపక శాఖ సిబ్బంది గాలింపు చర్యల్లో పాల్గొంటున్నారు. మియాపూర్, శేర్లింగంపల్లి, పటాన్‌చెరు డిప్యూటీ కమిషనర్లు స్వయంగా రంగంలోకి దిగి సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారు.

**రోబోటిక్ టెక్నాలజీతో అన్వేషణ...**

మియాపూర్ నుంచి పటాన్‌చెరు ముత్తంగి వరకు నాలాల వెంట రోబోటిక్ టెక్నాలజీ సహాయంతో బాలయ్య మృతదేహం కోసం గాలింపు కొనసాగుతోంది. నాలాల్లోని ప్రతి ప్రాంతాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తూ అధికారులు శోధన చేపడుతున్నారు.

**పోలీసుల దర్యాప్తు కొనసాగుతోంది...**

బాలయ్య నిజంగా మ్యాన్‌హోల్ ద్వారా నాలాలో పడ్డాడా లేదా అనే కోణంలోనూ పోలీసులు సమాంతరంగా దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ఘటనకు సంబంధించిన అన్ని కోణాలను పరిశీలిస్తూ ఆధారాలు సేకరిస్తున్నారు.

**నాలాల శుభ్రతకు ఊతం...**

బాలయ్య కోసం చేపట్టిన గాలింపు చర్యల నేపథ్యంలో ఐదేళ్లుగా పేరుకుపోయిన చెత్త, మురుగుతో నిండిపోయిన నాలాలను అధికారులు పూర్తిస్థాయిలో శుభ్రం చేస్తున్నారు. గాలింపు చర్యలతో పాటు డ్రైనేజీ వ్యవస్థను కూడా పరిశుభ్రం చేయడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ఆపరేషన్ ముస్కాన్–XII విజయవంతం

ప్రజా వాయిస్, హైదరాబాద్:సైబరాబాద్ పోలీసులు నిర్వహించిన ఆపరేషన్ ముస్కాన్–XII విజయవంతంగా ముగిసింది. జులై 1 నుంచి 31 వరకు నెల రోజుల పాటు చేపట్టిన ప్రత్యేక డ్రైవ్‌లో మొత్తం 664 మంది చిన్నారులను రక్షించారు. వీరిలో 644 మంది బాలురు, 20 మంది బాలికలు ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు.

**ఏడు ప్రత్యేక బృందాలతో తనిఖీలు...**

ఆపరేషన్ ముస్కాన్‌లో భాగంగా సైబరాబాద్ పోలీసులు ఏడు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి పరిశ్రమలు, కంపెనీలు, దుకాణాలు, హోటళ్లు, నిర్మాణ ప్రదేశాలు తదితర ప్రాంతాల్లో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో బాల కార్మికులుగా పనిచేస్తున్న, భిక్షాటన చేస్తున్న, ర్యాగ్ పికింగ్‌తో పాటు ఇతర ప్రమాదకర పరిస్థితుల్లో ఉన్న చిన్నారులను గుర్తించి రక్షించారు.

**తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాల చిన్నారులు...**

రక్షించిన చిన్నారుల్లో తెలంగాణకు చెందిన 162 మంది ఉండగా, ఇతర రాష్ట్రాలకు చెందిన 502 మంది చిన్నారులను గుర్తించినట్లు పోలీసులు తెలిపారు. వారి వివరాలను దర్పణ్ యాప్‌లో నమోదు చేసి, అవసరమైన చర్యలు చేపట్టారు.

**చిన్నారుల భద్రతే లక్ష్యం...**

తప్పిపోయిన చిన్నారులను గుర్తించి వారి కుటుంబాలకు చేర్చడం, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, చిన్నారుల రక్షణే ఆపరేషన్ ముస్కాన్ ప్రధాన లక్ష్యమని సైబరాబాద్ పోలీసులు తెలిపారు. భవిష్యత్తులో కూడా చిన్నారుల భద్రత కోసం ఇలాంటి ప్రత్యేక డ్రైవ్‌లను కొనసాగిస్తామని వెల్లడించారు.

# ధరణి భూ అక్రమాలపై ఉక్కుపాదం

మొదటి పేజీ తరువాయి

మంత్రి తెలిపారు. గతంలో నిషేధిత జాబితాలో చేర్చిన భూములపై సమగ్ర పరిశీలన కొనసాగుతోందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే 276 గ్రామాల్లో రీ–సర్వే పూర్తయిందని, ఇకపై ప్రతి సర్వే నంబర్‌కు ఆధార్ తరహాలో ప్రత్యేకమైన 'భూధార్' గుర్తింపు సంఖ్యను కేటాయిస్తామని వెల్లడించారు. అసైన్డ్ భూముల సమస్యల పరిష్కారానికి త్వరలో సమగ్ర విధానాన్ని తీసుకురానున్నట్లు తెలిపారు.

**ఇందిరమ్మ ఇళ్లకు నిధులు కొనసాగుతాయి...**

కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు అందకపోయినా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు బిల్లుల చెల్లింపులు నిలిపివేయబోమని మంత్రి హామీ ఇచ్చారు. క్రమం తప్పకుండా నిధులు విడుదల చేస్తామని స్పష్టం చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో ఎలాంటి ఆటంకాలు రానివ్వబోమన్నారు.

**రిజిస్ట్రేషన్ల ఆదాయం పెరిగింది...**

భూముల ధరల సవరణతో రిజిస్ట్రేషన్ల ఆదాయం 10 నుంచి 20 శాతం వరకు పెరిగిందని మంత్రి వెల్లడించారు. ప్రస్తుతం రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ల సంఖ్య కూడా గణనీయంగా పెరిగిందన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ శాఖ ద్వారా ప్రభుత్వానికి సుమారు రూ.18,000 కోట్ల ఆదాయం వచ్చే అవకాశం ఉందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

# భద్రాచలం వద్ద ఉద్ధృతంగా గోదావరి మూడో ప్రమాద హెచ్చరిక జారీ



**ప్రజా వాయిస్, భద్రాచలం:** భారీ వర్షాలతో గోదావరి నది భద్రాచలం వద్ద మహోగ్రరూపం దాల్చింది. ఎగువ ప్రాంతాల నుంచి భారీగా వరద నీరు చేరుతుండటంతో గోదావరి నీటిమట్టం 55 అడుగులకు చేరుకుంది. దీంతో అధికారులు మూడో ప్రమాద హెచ్చరికను జారీ చేసి నదీ పరివాహక ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేశారు.

**15 లక్షల క్యూసెక్కుల వరద ప్రవాహం...**

ఎగువ ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షాలతో పాటు ఉపనదుల నుంచి నీరు చేరుతుండటంతో సుమారు 15 లక్షల క్యూసెక్కుల వరద ప్రవాహం గోదావరిలో కొనసాగుతోంది. తీర ప్రాంతాలు, లోతట్టు గ్రామాలు వరద నీటితో చుట్టుముట్టబడగా, జిల్లా యంత్రాంగం సహాయక చర్యలను ముమ్మరం చేసింది.

**పర్ణశాల జలదిగ్బంధం...**

వరద ఉద్ధృతి కారణంగా పర్ణశాలలోని సీతమ్మవారి నారచీరల ప్రాంతం, శ్రీరాముని సింహాసనం, సీతమ్మవారి విగ్రహం, చెక్క బ్రిడ్జి, పరిసర ప్రాంతాల్లోని పలు దుకాణాలు నీటమునిగాయి. భద్రాచలం నుంచి చర్ల, కూనవరం, బూర్గంపాడు వెళ్లే ప్రధాన రహదారులపైకి వరద నీరు చేరడంతో రాకపోకలను అధికారులు తాత్కాలికంగా నిలిపివేశారు. ఆర్టీసీ బస్సు సర్వీసులను కూడా రద్దు చేశారు.

**పునరావాస కేంద్రాలకు తరలింపు...**

జిల్లా యంత్రాంగం, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలను సురక్షిత ప్రాంతాలకు, పునరావాస కేంద్రాలకు తరలిస్తున్నాయి. వరద ప్రభావిత ప్రాంతాల్లో నిరంతరం పరిస్థితిని పర్యవేక్షిస్తూ సహాయక చర్యలు కొనసాగిస్తున్నాయి.

**96 మండలాల్లో భారీ వర్షాలు...**

రాష్ట్రంలో నైరుతి రుతుపవనాలు చురుగ్గా కొనసాగుతున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. గత 24 గంటల్లో రాష్ట్రంలోని 96 మండలాల్లో భారీ నుంచి అతి భారీ వర్షపాతం నమోదైంది. జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలంలో అత్యధికంగా 14 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. ఆదిలాబాద్, కొమురం భీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, నిజామాబాద్, కరీంనగర్, పెద్దపల్లి, కామారెడ్డి, జయశంకర్ భూపాలపల్లి, నిర్మల్, వరంగల్ జిల్లాల్లోనూ భారీ వర్షాలు కురిశాయి.

**ప్రజలకు అధికారుల హెచ్చరిక...**

రాష్ట్రంలోని పలు జిల్లాల్లో నేడు కూడా తేలికపాటి నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ తెలిపింది. వర్షాలు, వరదల నేపథ్యంలో అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటకు రావద్దని, వాగులు, వంకలు, గోదావరి నదీ పరివాహక ప్రాంతాలకు వెళ్లొద్దని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు.

# హైదరాబాద్‌కు మరో గుడ్‌న్యూస్.. కొత్తగా 3 స్కైవాక్‌ల నిర్మాణం

మొదటి పేజీ తరువాయి

**ఐటీ ఉద్యోగులకు భారీ ఊరట...**

ఐకియా జంక్షన్‌లో నిర్మించనున్న స్కైవాక్ ద్వారా రాయదుర్గం మెట్రో స్టేషన్‌ను మైండ్‌స్పేస్ ఐటీ పార్క్, ఐకియా స్టోర్‌తో నేరుగా అనుసంధానించనున్నారు. దీంతో వేలాది మంది ఐటీ ఉద్యోగులు ట్రాఫిక్ మధ్య రోడ్డు దాటాల్సిన అవసరం లేకుండా సురక్షితంగా ప్రయాణించే అవకాశం కలుగుతుంది.

**దిల్‌సుఖ్‌నగర్, ఎల్‌బీనగర్‌లోనూ ప్రత్యేక ఏర్పాట్లు...**

దిల్‌సుఖ్‌నగర్ మెట్రో స్టేషన్, ఆర్టీసీ బస్ బే, సమీప కాలనీలను అనుసంధానించేలా మరో స్కైవాక్‌ను నిర్మించనున్నారు. అలాగే విజయవాడ, నల్గొండ జాతీయ రహదారులను కలిపే ఎల్‌బీనగర్ కీలక కూడలిలో కూడా స్కైవాక్ నిర్మించి మెట్రో స్టేషన్, బస్ స్టాండ్, కాలనీల మధ్య సురక్షిత అనుసంధానం కల్పించనున్నారు.

**ఆధునిక సౌకర్యాలతో నిర్మాణం..**

.కొత్త స్కైవాక్‌లలో ఎస్కలేటర్లు, లిఫ్టులు, వర్షం, ఎండ నుంచి రక్షణ కల్పించే కవర్డ్ వాక్‌వేలు, దివ్యాంగులకు అనుకూల ప్రత్యేక సదుపాయాలను ఏర్పాటు చేయనున్నారు. దీంతో అన్ని వర్గాల ప్రజలు సులభంగా వినియోగించుకునే అవకాశం ఉంటుంది.

**ట్రాఫిక్‌కు చెక్.. భద్రతకు ప్రాధాన్యం...**

స్కైవాక్‌ల నిర్మాణంతో పాదచారుల భద్రత మెరుగుపడటమే కాకుండా ట్రాఫిక్ సిగ్నళ్ల వద్ద రద్దీ తగ్గడం, వాహనాల నిరంతరాయ ప్రయాణం, ఇంధన ఆదా, కాలుష్య నియంత్రణ వంటి ప్రయోజనాలు కలగనున్నాయని అధికారులు తెలిపారు. మెట్రో, బస్సు, ఇతర ప్రజా రవాణా వ్యవస్థల మధ్య మెరుగైన అనుసంధానం ఏర్పడి నగర రవాణా మరింత సమర్థవంతంగా మారుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# రాజకీయ నేతలను లక్ష్యంగా హనీట్రాప్ కుట్ర

- మహిళ అరెస్ట్
- జైషే మహ్మద్ నెట్‌వర్క్‌తో సంబంధాలపై దర్యాప్తు
- జార్ఖండ్‌లో అర్పితా సర్కార్‌ను అరెస్ట్ చేసిన ఎస్‌టీఎఫ్
- ప్రముఖుల వ్యక్తిగత సమాచారం సేకరించే ప్రయత్నాలపై అనుమానాలు
- సువేందు అధికారి భద్రతకు సంబంధించిన వివరాలపై నిఘా పెట్టినట్లు అనుమానం

**ప్రజా వాయిస్, కోల్‌కతా:** పశ్చిమ బెంగాల్‌లో రాజకీయ ప్రముఖులను లక్ష్యంగా చేసుకుని హనీట్రాప్ ద్వారా వ్యక్తిగత, భద్రతా సమాచారాన్ని సేకరించేందుకు ప్రయత్నించినట్లు అనుమానిస్తున్న కేసులో స్పెషల్ టాస్క్ ఫోర్స్ (ఎస్‌టీఎఫ్) మరో కీలక అరెస్ట్ చేసింది. జైషే మహ్మద్ నెట్‌వర్క్‌తో సంబంధాలు ఉన్నట్లు అనుమానిస్తున్న హమీమ్ మండల్‌కు సహకరించిన ఆరోపణలపై అర్పితా సర్కార్ అనే మహిళను జార్ఖండ్‌లోని సాహెబ్‌గంజ్‌లో అదుపులోకి తీసుకుంది.

**హమీమ్ మండల్‌తో సంబంధాలపై దర్యాప్తు...**

ఇటీవల బర్ధమాన్‌లో అరెస్టైన హమీమ్ మండల్ పాకిస్థాన్‌కు చెందిన హ్యాండ్లర్ల సూచనల మేరకు పనిచేస్తున్న నెట్‌వర్క్‌లో భాగమని పోలీసులు అనుమానిస్తున్నారు. రాజకీయ ప్రముఖుల కదలికలపై నిఘా పెట్టడం, కొత్త వ్యక్తులను నెట్‌వర్క్‌లో చేర్చడం, భవిష్యత్తు ఉగ్ర కార్యకలాపాలకు అవసరమైన సమాచారాన్ని సేకరించడం వంటి కార్యకలాపాల్లో అతడు పాల్గొన్నట్లు దర్యాప్తు అధికారులు భావిస్తున్నారు.

**హనీట్రాప్ ద్వారా సమాచారం సేకరణ...?**

దర్యాప్తులో లభించిన వివరాల ప్రకారం అర్పితా సర్కార్‌ను రాజకీయ నాయకులు, ప్రముఖ వ్యక్తులతో పరిచయాలు పెంచుకునేందుకు ఉపయోగించినట్లు అనుమానిస్తున్నారు. సోషల్ మీడియా, వాట్సాప్ ద్వారా హమీమ్ మండల్‌తో ఆమె నిరంతరం సంప్రదింపులు జరిపినట్లు పోలీసులు గుర్తించారు. ఇద్దరి మధ్య జరిగిన చాట్‌లు దర్యాప్తులో కీలక ఆధారాలుగా లభించినట్లు వెల్లడించారు.

**డిజిటల్ ఆధారాల పరిశీలన...**

ప్రముఖులను హనీట్రాప్‌లోకి దింపి వారి వ్యక్తిగత సమాచారం, ఇతర కీలక వివరాలు సేకరించే ప్రయత్నం జరిగిందా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. సేకరించిన సమాచారాన్ని ఉగ్రవాద కార్యకలాపాలకు వినియోగించే ఉద్దేశం ఉందా అనే అంశంపైనా ఫోరెన్సిక్ నిపుణులు డిజిటల్ ఆధారాలను విశ్లేషిస్తున్నారు.

**సువేందు అధికారిపై నిఘా అనుమానం...**

ప్రాథమిక దర్యాప్తులో బీజేపీ సీనియర్ నేత, పశ్చిమ బెంగాల్ అసెంబ్లీలో ప్రతిపక్ష నేత సువేందు అధికారి ప్రయాణ మార్గాలు, కాన్వాయ్ కదలికలపై కూడా నిఘా పెట్టినట్లు అనుమానాలు వ్యక్తమయ్యాయి. అయితే ఈ అంశంపై దర్యాప్తు ఇంకా కొనసాగుతోందని, అన్ని కోణాల్లో విచారణ చేపడుతున్నట్లు పోలీసులు తెలిపారు. ఘటన అత్యంత సున్నితమైనదని పేర్కొంటూ, నిందితులకు అంతర్జాతీయ ఉగ్రవాద నెట్‌వర్క్‌లతో సంబంధాలు ఉన్నాయా అనే కోణంలో కూడా లోతుగా దర్యాప్తు కొనసాగుతోందని అధికారులు వెల్లడించారు.




## విద్యార్థినుల్లో ధైర్యం నింపిన 'పోలీస్ అక్క'

- మహిళల భద్రత, సైబర్ మోసాలపై సమగ్ర అవగాహన
- శంకరంపేట ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో కార్యక్రమం
- అల్లాదుర్గ్ సీఐ రేణుక, ఎస్ఐ ప్రవీణ్‌రెడ్డి

**ప్రజా వాయిస్, శంకరంపేట:** నేటి డిజిటల్ యుగంలో మహిళలు, బాలికలు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరాన్ని పోలీసు అధికారులు మరోసారి గుర్తు చేశారు. శంకరంపేట మండలంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించిన 'పోలీస్ అక్క' అవగాహన కార్యక్రమంలో అల్లాదుర్గ్ సీఐ రేణుక, శంకరంపేట ఎస్ఐ ప్రవీణ్‌రెడ్డి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా సీఐ రేణుక మాట్లాడుతూ, మహిళల భద్రత కోసం పోలీసు శాఖ అందుబాటులో ఉన్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. 'పోలీస్ అక్క' కార్యక్రమం లక్ష్యం, విధులు, అత్యవసర పరిస్థితుల్లో అందించే సహాయంపై విద్యార్థినులకు వివరించారు. మహిళలపై జరుగుతున్న వేధింపులు, నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి సంఘటన జరిగినా భయపడకుండా వెంటనే పోలీసులను ఆశ్రయించాలని సూచించారు.అలాగే ఇటీవల పెరుగుతున్న ఆన్‌లైన్ మోసాలు, సైబర్ ట్రాప్‌ల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. అపరిచితుల ఫోన్ కాల్స్, సందేశాలు, లింకులు, వ్యక్తిగత వివరాల విషయంలో అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద సంఘటనలు ఎదురైతే వెంటనే పోలీస్ అక్క సంప్రదింపు సంఖ్యకు సమాచారం అందించాలని తెలిపారు.

# ఎలాంటి అనుమతులు లేకుండా మహారాష్ట్ర నుంచి గడ్డి మందుల అక్రమంగా తరలింపు

- విక్రయంపై పోలీసుల ఉక్కుపాదం
- నలుగురు నిందితుల అరెస్ట్..
- రూ.1.44 లక్షల విలువైన గడ్డి మందులు, వాహనాలు స్వాధీనం
- రైతులు లైసెన్స్ ఉన్న దుకాణాల్లోనే మందులు కొనుగోలు చేయాలని డీసీపీ ఎ. భాస్కర్ సూచన



**ప్రజా వాయిస్ మంచిర్యాల క్రైమ్.** మంచిర్యాల జోన్ తాండూర్ సర్కిల్ కార్యాలయం లో ఏర్పాటు చేసిన పత్రిక సమావేశం లో మంచిర్యాల, ఎగ్గడి భాస్కర్ నిందితుల అరెస్ట్ వివరాలను వెల్లడించారు.

**నిందితుల వివరాలు:**

A1) గుండా రాజు, తండ్రి: కొమురయ్య, వయస్సు: 26 సంవత్సరాలు, కులం: మున్నూరు కాపు, వృత్తి: విద్యార్థి, నివాసం: అందవెల్లి గ్రామం, కాగజ్‌నగర్ మండలం.A2) పార్వతి కిరణ్, తండ్రి: సత్తయ్య, కులం: మున్నూరు కాపు, వృత్తి: డ్రైవర్, నివాసం: బట్టుపల్లి గ్రామం, కాగజ్‌నగర్ మండలం.A3) రుకుం వెంకటేష్, తండ్రి: పోశయ్య, వయస్సు: 36 సంవత్సరాలు, కులం: మున్నూరు కాపు, వృత్తి: వ్యవసాయం, నివాసం: వెంకటాపూర్ గ్రామం, భీమిని మండలం.A4) పల్లె రవీందర్, తండ్రి: భీమయ్య, వయస్సు: 36 సంవత్సరాలు, కులం: మున్నూరు కాపు, వృత్తి: వ్యవసాయం, నివాసం: వెంకటాపూర్ గ్రామం, భీమిని మండలం.

**స్వాధీనం చేసుకున్న వస్తువుల వివరాలు:**

Cr.No. 50/2026 (PS భీమిని)1. 5 లీటర్ల సామర్థ్యం గల 16 ప్లాస్టిక్ క్యాన్లు (Clinton Glyphosate) – విలువ రూ. 27,200/-2. 20 లీటర్ల సామర్థ్యం గల 6 ప్లాస్టిక్ క్యాన్లు (Roundup Herbicide) – విలువ రూ. 60,000/-3. 1 కిలో బరువు గల 10 ప్యాకెట్లు (Topper-77) – విలువ రూ. 16,900/-మొత్తం: 210 లీటర్ల గడ్డి మందు, మొత్తం విలువ రూ. 1,04,100/-4. Toyota Innova Car (AP15AV 4488) స్వాధీనం చేసుకోవడం జరిగింది.

**Cr.No. 51/2026**

(PS భీమిని)1. 20 లీటర్ల సామర్థ్యం గల 4 ప్లాస్టిక్ క్యాన్లు (Roundup Herbicide) – మొత్తం 80 లీటర్లు, విలువ రూ. 40,000/-2. రెండు ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకోవడం జరిగింది.డీసీపీ మాట్లాడుతూ.. రాంపూర్ గ్రామ శివారులోని ఎక్స్ రోడ్ వద్ద టొయోట ఇన్నోవా Car (AP15AV 4488) మరియు వెంకటాపూర్ గ్రామ పరిసరాల్లో ద్విచక్ర వాహనాల్లో గడ్డి మందు అక్రమంగా రవాణా చేస్తున్నట్లు నమ్మదగిన సమాచారం అందడంతో, భీమిని ఎస్సై కోటేశ్వర్ తన సిబ్బందితో కలిసి తనిఖీలు నిర్వహించారు. తనిఖీల్లో గడ్డి మందు ప్లాస్టిక్ క్యాన్లు, ప్యాకెట్లు లభించగా వాటిని స్వాధీనం చేసుకొని నిందితులను అదుపులోకి తీసుకున్నారు. విచారణలో నిందితులు మహారాష్ట్ర రాష్ట్రంలోని రాజురా పట్టణం నుండి ఈ గడ్డి మందులను కొనుగోలు చేసి, భీమిని మండల పరిధిలో రైతులకు అక్రమంగా విక్రయించేందుకు తీసుకొస్తున్నట్లు వెల్లడైందన్నారు గ్లైఫోసేట్ వంటి గడ్డి మందుల వాడకం వల్ల భూమి సారవంతం తగ్గిపోవడం, పంట దిగుబడి తగ్గడం, పర్యావరణానికి హాని కలగడం, రైతులకు చర్మ సంబంధిత వ్యాధులు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. రైతులు ప్రభుత్వం అనుమతించిన, లైసెన్సు కలిగిన ఎరువులు మరియు పురుగుమందుల దుకాణాల నుంచే మందులు కొనుగోలు చేసి తప్పనిసరిగా రసీదు తీసుకోవాలని సూచించారు. దళారుల మోసాలకు గురికాకుండా జాగ్రత్తగా ఉండాలని, గ్రామాల్లో ఎవరైనా అనుమతులు లేకుండా గడ్డి మందులు విక్రయిస్తున్నట్లు సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ఏసీపీ శ్రీ కిరణ్ కుమార్, టాస్క్‌ఫోర్స్ ఏసీపీ బి. శ్రీనివాస్ రావు, తాండూర్ సీఐ దేవయ్య, భీమిని ఎస్సై కోటేశ్వర్, టాస్క్‌ఫోర్స్ ఎస్సైలు దీకొండ రమేష్, లక్ష్మణ్ రావు, సిబ్బంది లవన్, రాజేందర్, మట్ట రమేష్, మైకాంత్, నీలిగొండ అంజయ్య, ముస్తఫా, రమేష్, కిరణ్ మరియు సుబ్బారావు పాల్గొన్నారు



## ఆరోగ్య సేవల నాణ్యత పెంచాలి

- జిల్లా కార్యక్రమ అధికారి డా. నవ్య
- జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలుపై సమీక్ష..
- సీజనల్ వ్యాధుల నివారణకు ప్రత్యేక దృష్టి
- ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంపై అధికారులకు ఆదేశాలు

**ప్రజా వాయిస్, పెద్ద శంకరంపేట:** మండల పరిధిలోని శంకరంపేట–ఎ, రేగోడ్, అల్లాదుర్గ్, గడ్డిపెద్దాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో అమలవుతున్న జాతీయ ఆరోగ్య కార్యక్రమాల పురోగతిని జిల్లా కార్యక్రమ అధికారి డా. నవ్య సమీక్షించారు. కార్యక్రమాల అమలులో నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో పూర్తి చేసి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా కృషి చేయాలని వైద్యాధికారులకు సూచించారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని సీజనల్ వ్యాధుల నివారణ చర్యలను మరింత ముమ్మరం చేయాలని, గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల్లో ఆరోగ్య అవగాహన పెంచాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆరోగ్య పథకాల అమలులో నిర్లక్ష్యానికి తావులేకుండా సేవల నాణ్యతను మెరుగుపర్చాలని, ప్రతి ఆరోగ్య కేంద్రం ప్రజలకు మరింత చేరువ కావాలని డా. నవ్య సూచించారు. సమావేశంలో సంబంధిత వైద్యాధికారులు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు –2026 ప్రారంభం

**ప్రజా వాయిస్ ఆసిఫాబాద్** ఆసిఫాబాద్ జిల్లా ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా అవగాహన పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. "సుస్థిర జీవన ప్రారంభానికి తల్లిపాలు – పనిచేస్తున్న వాటిని బలోపేతం చేద్దాం" అనే ఈ సంవత్సరపు థీమ్‌తో వారోత్సవాలు జరుగుతున్నాయి.పుట్టిన మొదటి గంటలోపు తల్లిపాలు పట్టించడం, మొదటి ఆరు నెలలు పూర్తిగా తల్లిపాలు మాత్రమే ఇవ్వడం, తర్వాత రెండేళ్లు లేదా అంతకంటే ఎక్కువ కాలం తల్లిపాలను కొనసాగించడం ద్వారా శిశువుల ఆరోగ్యం, ఎదుగుదల, రోగనిరోధక శక్తి మెరుగుపడతాయని జిల్లా కలెక్టర్ తెలిపారు. తల్లిపాలు శిశువుకు సంపూర్ణ ఆహారమని, తల్లికి కూడా ఆరోగ్య ప్రయోజనాలు కలిగిస్తాయని పేర్కొన్నారు.పోషణ్ అభియాన్ ఆధ్వర్యంలో ఆగస్టు 1 నుండి 7 వరకు జిల్లాలోని అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు, ర్యాలీలు, గర్భిణీలు–బాలింతల సమావేశాలు, ఇంటింటి సందర్శనలు, కౌన్సెలింగ్ నిర్వహించనున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు, పోషణ్ అభియాన్ బృందం, సీడీపీవోలు పాల్గొన్నారు.





## జేత్వాన్ బుద్ధ విహార్‌లో అన్నాభావు సాఠే జయంతి

**ప్రజా వాయిస్ ఆసిఫాబాద్** వాంకిడి మండలం దళిత సాహిత్య పితామహుడు అన్నాభావు సాఠే 106వ జయంతిని వాంకిడి మండలం జేత్వాన్ బుద్ధ విహార్‌లో శనివారం నిర్వహించారు. చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.కమ్యూనిస్ట్ నాయకుడైన అన్నాభావు సాఠే అంబేద్కరిస్టుగా మారి గొప్ప సాహిత్యవేత్తగా గుర్తింపు పొందారని భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు డాక్టర్ అశోక్ మహుల్కర్ పేర్కొన్నారు. గ్రంథాలు రష్యా యూనివర్సిటీలో ఉన్నాయని, రష్యాలో విగ్రహం ఏర్పాటైన తొలి భారతీయుడు తెలిపారు.కార్యక్రమంలో దుర్గం దొండుజి శ్యామ్ రావు, ఒంద్రే గోపినాథ్, దుర్గం లహుజి శ్యామ్ రావు, పాండు జాడే, డొంగ్రే బిక్షపతి, చునార్కర్ నూతన్, ప్రశాంత్ జాడే, దుర్గం పోత తదితరులు పాల్గొన్నారు.



## పాలకుర్తి పోచమ్మ గుడి ప్రాంగణంలో సీసీ రోడ్డు నిర్మాణానికి దాతల సహకార్రాం

**దాత మాజీ ఉప సర్పంచ్ కాటాబత్తిని రమేష్ కుమారుడు సూర్య**

**ప్రజా వాయిస్/పాలకుర్తి** పాలకుర్తి మండల కేంద్రంలోని శ్రీ పోచమ్మ గుడి ప్రాంగణంలో భక్తుల సౌకర్యార్థం సీసీ , ప్లాట్‌ఫామ్ నిర్మాణ పనులకు దాతలు ముందుకు వచ్చారు .ఈ నిర్మాణ పనులకు పాలకుర్తి మాజీ ఉపసర్పంచ్ కాటబత్తిని రమేష్ కుమారుడు సూర్య తన వంతు ఆర్థిక సహకారం అందిస్తూ సీసీ ప్లాట్‌ఫామ్ ఏర్పాటు చేస్తున్నారు. సేవాభావాన్ని గ్రామ ప్రజలు, ఆలయ భక్తులు అభినందిస్తున్నారు.ఈ సందర్భంగా పాలకుర్తి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కమ్మగాని విజయ నాగన్న గౌడ్ మాట్లాడుతూ, పోచమ్మ గుడి అభివృద్ధికి మరింత మంది దాతలు ముందుకు వచ్చి తమ వంతు సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ప్లాట్ ఫామ్ నిర్మాణానికి సుమారు రెండు లక్షల రూపాయలు ఖర్చు అవుతుంది డబ్బులు కాటబత్తిని రమేష్ కుమారుడు సూర్య ముందుకు వచ్చాడు ప్రజల సహకారంతో ఆలయ ప్రాంగణాన్ని మరింత సుందరంగా, సౌకర్యవంతంగా తీర్చిదిద్దేందుకు కృషి కొనసాగుతుందని తెలిపారు. గ్రామాభివృద్ధిలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం ఎంతో విలువైనదని పేర్కొన్నారు శ్రావణమాసంలో పోచమ్మ పండుగ ఉన్నందున గుడిలో గుడి ముందు గ్రానైట్ వేయడానికి ఎవరైనా దాత ముందుకు రావాలని పాలకుర్తి గ్రామ సర్పంచ్ కమ్మగాని విజయ నాగన్న గౌడ్ కోరారు, ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గాదెపాక కిరణ్ వార్డు సభ్యులు మామిండ్ల కవిత శోభన్ బాబు, దాసరి అనూష మధు ,కమ్మగాని సుధాకర్ ,జలగం మమత, నరేష్ వెలమకంటి స్వప్న సతీష్ కాటబత్తిని రమేష్ సోదరుడు కాటబత్తిని సోమేశ్వర్, ఆర్ఎంపి యజమాని ఉపేందర్, గ్రామపంచాయతీ సిబ్బంది గాదపాక పరంజ్యోతి తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా దాతలుగా ముందుకొచ్చిన కుటుంబాన్ని పాలకుర్తి గ్రామపంచాయతీ పాలకవర్గం అభినందించారు

## ప్రజా వాయిస్ కథనానికి స్పందన

- కేసారం అండర్‌పాస్ వద్ద మట్టి తొలగింపు ప్రారంభం
- త్వరలో రహదారి మరమ్మతులు చేపడతాం
- ఆర్‌అండ్‌బీ ఏఈ సుస్మిత హామీ

**ప్రజావాయిస్ / మోమిన్‌పేట్:** వికారాబాద్ జిల్లా మోమిన్‌పేట్ మండలంలోని కేసారం రైల్వే అండర్‌పాస్ రహదారి దుస్థితిపై ప్రజా వాయిస్ ప్రచురించిన కథనానికి ఆర్‌అండ్‌బీ శాఖ అధికారులు వెంటనే స్పందించారు. నాలుగేళ్లుగా వర్షపు నీరు నిలిచి ప్రమాదకరంగా మారిన అండర్‌పాస్ రహదారి వద్ద ఇరువైపులా పేరుకుపోయిన మట్టిని తొలగించే పనులను ప్రారంభించారు.రైల్వే అండర్‌పాస్ నిర్మాణ సమయంలో తవ్విన మట్టిని రహదారి పక్కనే పోయడంతో వర్షపు నీరు వెళ్లే మార్గం లేక రోడ్డుపైనే నిలిచిపోయేది. దీంతో భారీ గుంతలు ఏర్పడి ద్విచక్ర వాహనదారులు, ఆటో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యపై ప్రజా వాయిస్ ప్రచురించిన కథనం ప్రజల్లో చర్చనీయాంశంగా మారడంతో సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో స్పందించారు.ఈ సందర్భంగా ఆర్‌అండ్‌బీ శాఖ ఏఈ సుస్మిత మాట్లాడుతూ, ప్రస్తుతం రహదారి ఇరువైపులా ఉన్న మట్టిని తొలగిస్తున్నామని, వర్షపు నీరు సాఫీగా వెళ్లేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అలాగే అండర్‌పాస్ రహదారికి త్వరలోనే మరమ్మతు పనులు చేపట్టి ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని ఆమె హామీ ఇచ్చారు.స్థానికులు, ప్రయాణికులు అధికారుల స్పందనను స్వాగతిస్తూ, కేవలం తాత్కాలిక చర్యలతో సరిపెట్టకుండా శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతున్నారు. నాణ్యమైన బీటీ రహదారి నిర్మాణంతో పాటు వర్షపు నీరు నిల్వ కాకుండా శాశ్వత డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.





## నేన్నెల మండలంలో దళిత మహిళా సర్పంచులకు అవమానము

- తీవ్ర నిరసన..
- ఎమ్మెల్యే గడ్డం వినోద్, బీమ్మెన హరీష్ గౌడ్ బేషరతుగా క్షమాపణ చెప్పాలి!
- లేదంటే ఎమ్మెల్యే కార్యాలయాన్ని ముట్టడిస్తాం
- దళిత సంఘాలు, మహిళా సర్పంచ్‌ల హెచ్చరిక

**ప్రజా వాయిస్/ బెల్లంపల్లి** నెన్నెల మండలం గొల్లపల్లి గ్రామంలో నేడు తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. గ్రామ అభివృద్ధి పనుల ప్రారంభోత్సవంలో భాగంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో దళిత మహిళా సర్పంచ్‌లను ఉద్దేశపూర్వకంగా అవమానపరిచారంటూ స్థానిక ప్రజాప్రతినిధులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సంఘటనకు సంబంధించి గొల్లపల్లి గ్రామ సర్పంచ్ జాడి లక్ష్మి మరియు జోగాపూర్ మహిళా సర్పంచ్ మీడియాతో మాట్లాడుతూ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.గ్రామంలో నూతనంగా చేపట్టిన రోడ్డు పనుల ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే గడ్డం వినోద్ విచ్చేశారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్‌లుగా తమను (జాడి లక్ష్మి మరియు జోగాపూర్ మహిళా సర్పంచ్) అధికారికంగా ఆహ్వానించారు. అయితే, కొబ్బరికాయ కొట్టే సమయంలో మండలానికి చెందిన బీమ్మెన హరీష్ గౌడ్ అడ్డుకుని, తమను పక్కకు నెట్టివేయడం ద్వారా తీవ్రంగా అవమానించారని వారు ఆరోపించారు."నియోజకవర్గానికి దళిత వర్గానికి చెందిన ఎమ్మెల్యే గెలిచి ఉండి, స్వయంగా దళితులకే ఇలాంటి అవమానాలు జరుగుతుంటే మిమ్మల్ని ఏమనాలో అర్థం కావడం లేదు." "తాము దళిత కుటుంబానికి చెందిన వాళ్లమని చెప్పుకునే ఎమ్మెల్యే గారు, నేడు అగ్రకులాల వారికి కొమ్ము కాస్తూ మమ్మల్ని చిన్నచూపు చూడటం అత్యంత సిగ్గుచేటు."తక్షణమే ఎమ్మెల్యే గడ్డం వినోద్ మరియు హరీష్ గౌడ్ దళిత మహిళా సర్పంచ్‌లకు బేషరతుగా క్షమాపణ చెప్పాలి.లేనిపక్షంలో దళిత సంఘాలను కలుపుకుని రాష్ట్రవ్యాప్తంగా, మండల కేంద్రంలో తీవ్ర ఆందోళనలు చేపడతామని, అవసరమైతే ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ముట్టడిస్తామని వారు హెచ్చరించారు.

# బాల కార్మిక వ్యవస్థపై కొరడా

- 124 మంది చిన్నారులకు విముక్తి
- 108 మంది యజమానులపై కేసులు
- జిల్లా వ్యాప్తంగా నెల రోజుల సుడిగాలి తనిఖీలు
- బాలల హక్కులకు భంగం కలిగిస్తే కఠిన చర్యలే
- జిల్లా ఎస్పీ అధికారి శరత్ చంద్ర పవార్



**ప్రజా వాయిస్,నల్లగొండ:** బాల కార్మిక వ్యవస్థపై నల్లగొండ జిల్లా పోలీసులు ఉక్కుపాదం మోపారు. నెల రోజుల పాటు జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన ముస్కాన్-12 ప్రత్యేక కార్యక్రమంలో బాల కార్మికులుగా పనిచేస్తున్న 124 మంది చిన్నారులను రక్షించి, వారితో పని చేయించిన 108 మంది యజమానులపై కేసులు నమోదు చేశారు. బాలల హక్కులను కాలరాసే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని జిల్లా పోలీసు అధికారి శరత్ చంద్ర పవార్ స్పష్టం చేశారు.బియ్యం మిల్లులు, బేకరీలు, భోజనశాలలు, పరిశ్రమలు, మరమ్మతుల కేంద్రాలు, నిర్మాణ ప్రాంతాలు, వాణిజ్య సంస్థలపై నిర్వహించిన ఆకస్మిక తనిఖీల్లో ఈ చిన్నారులను గుర్తించి రక్షించారు. వారిలో 122 మంది బాలురు, ఇద్దరు బాలికలు ఉన్నారు. బీహార్, ఉత్తరప్రదేశ్, కర్ణాటక, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన చిన్నారులు కూడా అధిక సంఖ్యలో ఉన్నట్లు గుర్తించారు.రక్షించిన చిన్నారులను బాలల సంక్షేమ కమిటీ ఎదుట హాజరుపరిచి, నిబంధనల మేరకు తల్లిదండ్రులకు అప్పగించడం లేదా సంరక్షణ గృహాలకు తరలించారు. వారి విద్య, పునరావాసం, సంక్షేమానికి అవసరమైన చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు.14 ఏళ్లలోపు పిల్లలను పనిలో పెట్టడం చట్టవిరుద్ధమని, 14 నుంచి 18 ఏళ్ల మధ్య వయస్సు గల బాలలను ప్రమాదకర పనుల్లో నియమించడం కూడా నేరమేనని జిల్లా పోలీసు అధికారి హెచ్చరించారు. బాల కార్మికులు ఎక్కడ కనిపించినా వెంటనే పోలీసులకు సమాచారం అందించి చిన్నారుల రక్షణలో ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

# వట్టిపల్లి పోలీస్ స్టేషన్ పై గ్రామస్తుల దాడి

- తాము రాకముందే శవాన్ని ఎలా తీశారు అంటూ ఆగ్రహం
- పోలీసుల తీరుతో తీవ్రహగ్రం
- పోలీస్ స్టేషన్ ఎదుట ఉద్రిక్తత
- భారీ బందోబస్తు
- బాధ్యులపై చర్యలు తీసుకుంటాం సీ ఐ అనిల్ కుమార్



**ప్రజా వాయిస్,సంగారెడ్డి :** చెట్టుకు ఉరేసుకున్న యువకుడిని పోలీసులు వారికి సంబంధించిన బంధువులు రాకముందే కిందికి దింపి పోస్ట్మార్టంకు తరలించడంపై ఆగ్రహించిన గ్రామస్తులు ఒక్కసారిగా వట్టిపల్లి పోలీస్ స్టేషన్ పై దాడి చేశారు. స్టేషన్లో ఉన్న అద్దాలు ఫర్నిచర్ ను ధ్వంసం చేయడం జరిగింది. ఈ సంఘటన శనివారంసంగారెడ్డి జిల్లా వట్ పల్లి పోలీస్ స్టేషన్‌ను దరఖాస్తుపల్లి గ్రామస్తులు ముట్టడించారు. స్టేషన్‌పై దాడికి దిగి ఫర్నిచర్, అద్దాలను ధ్వంసం చేయడంతో అక్కడ తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. వట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓ దాబాలో పని చేస్తున్న బీరప్ప అనే 22 ఏళ్ల యువకుడు చెట్టుకు ఉరివేసుకొని అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. అయితే మృతుడి కుటుంబ సభ్యులకు సమాచారం అందించకుండానే పోలీసులు మృతదేహాన్ని చెట్టుపై నుంచి కిందకు దించడంతో గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులతో పాటు దాబా యజమానుల తీరుపై మండిపడుతూ పోలీస్ స్టేషన్‌కు తరలివచ్చిన దరఖాస్తుపల్లి గ్రామస్తులు, పోలీసులతో తీవ్ర వాగ్వాదానికి దిగారు. ఆందోళన తీవ్రమవడంతో పోలీస్ స్టేషన్‌పై దాడి చేసి ధ్వంసం చేశారు. సంగారెడ్డి జిల్లా వట్ పల్లి పోలీస్ స్టేషన్ వద్ద పరిస్థితులు ఒక్కసారిగా వేడెక్కాయి. వట్ పల్లి పరిధిలోని ఓ దాబాలో పనిచేస్తున్న 22 ఏళ్ల బీరప్ప అనే యువకుడు సమీపంలో ఉన్న చెట్టుకు ఉరివేసుకొని అనుమానాస్పదంగా మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని చెట్టుపై నుంచి కిందకు దించారు. అయితే మృతుడి కుటుంబ సభ్యులకు కానీ, గ్రామస్తులకు కానీ ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా మృతదేహాన్ని కిందకు ఎలా దించుతారంటూ దరఖాస్తుపల్లి గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మృతిపై పలు అనుమానాలు ఉన్నాయని, దాబా యజమానులు మరియు పోలీసుల తీరుపై అనుమానం వ్యక్తం చేస్తూ పెద్ద ఎత్తున గ్రామస్తులు వట్ పల్లి పోలీస్ స్టేషన్‌ను ముట్టడించారు.పోలీసులతో గ్రామస్తుల వాగ్వాదం తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. ఆవేశంతో రగిలిపోయిన దరఖాస్తుపల్లి వాసులు పోలీస్ స్టేషన్‌పై దాడికి దిగారు. స్టేషన్‌లోని ఫర్నిచర్, కిటికీల అద్దాలను ధ్వంసం చేశారు. ఘటనతో వట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాల్లో తీవ్ర భయాందోళనలు నెలకొన్నాయి. పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు సిఐ అనిల్ కుమార్ అదనపు సిబ్బందితో అక్కడికి చేరుకున్నారు. బీరప్ప మృతికి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని, తమకు న్యాయం చేయాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. సంఘటన స్థలాన్ని జోగిపేట సి అనిల్ కుమార్ తో పాటు వివిధ పోలీస్ స్టేషన్ల ఎస్సైలు అక్కకు చేరుకొని ఆందోళనకారులను శాంతిప జేశారు. పోస్టుమార్టం నిమిత్తం శవాన్ని జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు

# కట్టారు... వదిలేశారు!

- నిర్మాణాలకే పరిమితమైన బస్తీ దవాఖానాలు
- నిరుపయోగంగా ప్రజాధనం!

**ప్రజా వాయిస్ సిద్దిపేట దుబ్బాక** సిద్దిపేట జిల్లా దుబ్బాక నియోజకవర్గ పరిధిలోని మిరుదొడ్డి మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో బస్తీ దవాఖానాల పరిస్థితి అత్యంత దయనీయంగా మారింది. ప్రభుత్వ నిధులతో ఆర్భాటంగా భవనాలు నిర్మించి, మంత్రుల పర్యటనల్లో ప్రారంభోత్సవాలు కానిచ్చేసిన అధికారులు, ఆ తర్వాత వాటిని పూర్తిగా విస్మరించారు. ఫలితంగా కోట్లాది రూపాయల ప్రజాధనంతో నిర్మించిన ఈ భవనాలు ప్రస్తుతం నిరుపయోగంగా మారి దర్శనమిస్తున్నాయి. అసలు ఈ భవనాలు దేని కోసం నిర్మించారో కూడా తెలియని అయోమయ స్థితిలో స్థానిక ప్రజలు ఉన్నారంటే పరిస్థితి ఎంత తీవ్రంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. వైద్యం అందుబాటులోకి వస్తుందని ఆశపడిన పేదలకు నిరాశే మిగిలింది.ఈ ఆసుపత్రుల నిర్మాణం పేద ప్రజల ఆరోగ్య రక్షణ కోసమా లేక కేవలం కాంట్రాక్టర్ల స్వప్రయోజనాల కోసమా అని స్థానిక మేధావులు, సంఘ సంస్కర్తలు తీవ్ర స్థాయిలో ప్రశ్నిస్తున్నారు. ప్రస్తుతం వైద్య ఆరోగ్య శాఖ నిర్లక్ష్యం కారణంగా ఈ భవనాలు మందుబాబులకు, అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారుతున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామాల్లో ఎక్కువమంది వ్యవసాయంపై ఆధారపడి జీవించే నిరుపేదలే ఉంటారు. ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లి భారీగా ఖర్చు పెట్టుకునే స్తోమత లేక, నాణ్యమైన వైద్యం అందక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దవాఖానాల్లో కనీసం రోగానికి తగ్గ మందులు కూడా ఇచ్చే పరిస్థితి లేకపోవడంపై విశ్లేషకులు సైతం విమర్శలు గుప్పిస్తున్నారు.స్థానికంగా బస్తీ దవాఖానాలు పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తే తమకు మెరుగైన వైద్య సేవలు అందడమే కాకుండా, దూర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణ భారం, ఆర్థిక ఇబ్బందులు తగ్గుతాయని గ్రామీణులు ఆశిస్తున్నారు. ఇప్పటికైనా తెలంగాణ ప్రభుత్వం, వైద్య ఆరోగ్య శాఖ వెంటనే స్పందించి ఈ బస్తీ దవాఖానాలకు తగినంత మంది వైద్యులను, సిబ్బందిని నియమించాలి. తగిన మందులు అందుబాటులో ఉంచి పేదల ప్రాణాలతో చెలగాటం ఆడటం ఆపాలని, ప్రజా ఆరోగ్యమే పరమావధిగా ఉచిత సేవలు అందించాలని మిరుదొడ్డి మండల ప్రజలు, విద్యావంతులు ఏకగ్రీవంగా డిమాండ్ చేస్తున్నారు.






# చెరువులో ఎస్టీపీ పై రగులుతున్న పోరు

- అంబీర్ చెరువులో నిర్మాణాన్ని వెంటనే నిలిపివేయాలని ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి డిమాండ్
- కంచె చేను మేసినట్టే ప్రభుత్వమే చట్టాలు ఉల్లంఘిస్తోంది అంటూ మండిపాటు
- సుందరీకరణ పేరుతో చెరువుల కబ్జా
- రాజకీయ నేతలపై రవికుమార్ యాదవ్ తీవ్ర విమర్శలు
- ఆదిత్యనగర్ కాలనీవాసుల పోరాటానికి సంపూర్ణ మద్దతు ప్రకటించిన బీజేపీ నేతలు

**ప్రజా వాయిస్,శేరిలింగంపల్లి:**అంబీర్ చెరువులో ఎఫ్‌టీఎల్ పరిధిలో నిర్మిస్తున్న ఎస్టీపీ (సీవరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్) పనులను వెంటనే నిలిపివేయాలని చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఆదిత్యనగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆహ్వానం మేరకు నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొని కాలనీవాసుల ఆందోళనకు మద్దతు ప్రకటించారు.కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు వెంకటరెడ్డి మాట్లాడుతూ, ఎన్నో ఏళ్లుగా అంబీర్ చెరువును పరిరక్షించేందుకు పోరాడుతున్నప్పటికీ, ఎఫ్‌టీఎల్ ప్రాంతంలో ఎస్టీపీ నిర్మాణాన్ని ప్రభుత్వం కొనసాగిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై స్థానిక ఎమ్మెల్యేను ఆశ్రయించినా ఫలితం లేకపోవడంతో కోర్టును కూడా ఆశ్రయించాల్సి వచ్చిందన్నారు.ఈ సందర్భంగా ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ..ఒకప్పుడు 250 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న అంబీర్ చెరువు రాజకీయ నాయకుల కబ్జాల కారణంగా ప్రస్తుతం 150 ఎకరాలకు కుదించబడిందని ఆరోపించారు.కంచె చేను మేసినట్లుగా ప్రభుత్వమే నిబంధనలు ఉల్లంఘిస్తూ ఎఫ్‌టీఎల్‌లో ఎస్టీపీ నిర్మిస్తోంది. కాలనీవాసుల పోరాటం న్యాయబద్ధమైనది. ఈ నిర్మాణాన్ని అడ్డుకునేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటాం. అవసరమైతే కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాం అని స్పష్టం చేశారు.రాష్ట్ర అధికార ప్రతినిధి, కంటెస్టెంట్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ, సుందరీకరణ పేరుతో చెరువులను ఆక్రమించి కొందరు రాజకీయ నాయకులు ప్రజా ఆస్తులను దోచుకుంటున్నారని విమర్శించారు.ఆదిత్యనగర్ కాలనీవాసుల సమస్యను తమ సమస్యగా భావించి, ఎంపీతో కలిసి పరిష్కారం కోసం ఉద్యమాన్ని కొనసాగిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘ అధ్యక్షుడు రెడ్డి, జనరల్ సెక్రెటరీ శ్రీనివాసరెడ్డి, భరత్ కుమార్, భారతీయ జనతా పార్టీ నాయకులు రవీంద్రరావు ,సీతారామరాజు, కృష్ణంరాజు, కేశవులు అరుణ్ కుమార్,దుర్గాప్రసాద్,నర్సింగ్ రావు, నర్సింగ్ యాదవ్,వెంకటస్వామి రెడ్డి,రాయల్,ఎస్కే చాంద్, సైదమ్మ నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా వాయిస్ కథనానికి స్పందన

- బురద రోడ్లల్లో బోనాలు ఎట్లా తీసేది కథనానికి స్పందించిన మున్సిపల్ ఛైర్మన్, మున్సిపల్ అధికారులు
- మున్సిపాలిటీ ఎలాంటి సమస్యలు తలెత్తిన తన దృష్టికి తీసుకురావాలని ప్రజలకు వినతి..
- ప్రజా వాయిస్ కు కృతజ్ఞతలు తెలిపిన జహీరాబాద్ మున్సిపాలిటీ ఛైర్మన్, అధికారులు మరియు ప్రజలు

**ప్రజా వాయిస్ జహీరాబాద్:** మున్సిపాలిటీ పట్టణ పరిధిలో బురద రోడ్లలో బోనాలు ఎట్లా తీసేది అనే వార్త కథనాన్ని ప్రజా వాయిస్ లో ప్రచురించగా ఎట్టకేలకు మున్సిపల్ అధికారులు, మున్సిపల్ ఛైర్మన్ స్పందించారు. పట్టణంలోని హమాలీ కాలనీలో గల పెద్దమ్మ గుడికి శాంతి నగర్ ఐడిఎస్ఎంటి కాలనీ, హమాలీ కాలనీ, అదేవిధంగా గడి వీధిలో గల ఊరడమ్మ కు ప్రజలు నేడు ఆదివారం బోనాలు పండుగ ఉన్నందున బోనాలు పెద్ద ఎత్తున తీయడానికి వచ్చే భక్తులకు , ప్రజలకు ఎటువంటి హానీ జరగకుండా ప్రజలు తమ వార్డులలో ఆహ్లాదకరమైన వాతావరణంలో సంతోషంగా బోనాల పండుగను జరుపుకోనేలా మున్సిపల్ అధికారులు, మున్సిపల్ ఛైర్మన్, బురద రోడ్ల నుండి ప్రజలకు విముక్తి పలికి, బోనాలు పండుగను ప్రజలు ఘనంగా జరుపుకునేలా ఎటువంటి ఇబ్బందులూ జరగకుండా బోనాలను ప్రజలు మంచి పండుగ వాతావరణంలో సంతోషంగా జరిగే విధంగా మున్సిపల్ అధికారులు, ఛైర్మన్ పరిష్కార దిశగా అడుగులు వేయడం జరిగింది. అదేవిధంగా ప్రజా వాయిస్ పత్రికకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన మున్సిపాలిటీ ప్రజానీకం..



# ఇందోల్ గ్రామ పంచాయతీ అధికారుల ఆకస్మిక తనిఖీ

- గ్రామంలో పనుల తీరు, రికార్డుల నిర్వహణపై పరిశీలన

**ప్రజావాయిస్/కోట్ పల్లి:** వికారాబాద్ జిల్లా కోటపల్లి మండల పరిధిలోని ఇందోల్ గ్రామపంచాయతీని శనివారం డిఎల్పిఓ అధికారిని సంధ్యారాణి,ఆకస్మిక తనిఖీ చేశారు.గ్రామంలో పనుల తీరు, రికార్డుల నిర్వహణను గ్రామ పంచాయతీ పాలకవర్గాన్ని అడిగి తెలుసుకున్నారు.ఈ తనిఖీలో ఎంపిడిఓ హేమంత్,ఎంపిఓ సురేందర్ రెడ్డి లు ఉన్నారు. అయితే ఇదిలా ఉండగా గ్రామ సర్పంచ్ నిర్లక్ష్యం కారణంగా అభివృద్ధి కుంటుబడిందని, అభివృద్ధి పనుల విషయంలో వార్డు సభ్యుల అభిప్రాయాలు గాని గ్రామ ప్రజల నుండి ఎలాంటి అభిప్రాయ సేకరణ తీసుకోకుండా నిర్లక్ష్యపు వైఖరి అనుసరిస్తున్నారని, పైగా వీరికి గ్రామపంచాయతీ కార్యదర్శి, మండల అధికారులు సానుకూలంగా వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తూ పలువురు వార్డ్ సభ్యులు జూలై 20వ తేదీన జిల్లా కలెక్టరేట్లో ఫిర్యాదు చేసినట్లు తెలుస్తోంది. అంతేగాక పంచాయతీ పాలనపై విచారణ జరిపించి చర్యలు తీసుకొని గ్రామ అభివృద్ధికి సహకరించాలని ఫిర్యాదు లేఖలో కోరినట్లు సమాచారం.






# అభివృద్ధి పేరుతో భూములు లాక్కుంటారా?

- దళిత,పేద రైతుల భూములు తీసుకోవడం అన్యాయం
- 2013 భూ చట్టం ప్రకారం మూడు రెట్ల పరిహారం, ఇతర ప్రాంతాల్లో భూములు ఇవ్వాలి
- కలెక్టర్ ఆఫీస్ ముందు కేవీపీస్, రైతు వ్యవసాయ కార్మిక సంఘాల డిమాండ్

**ప్రజావాయిస్/వికారాబాద్ జిల్లా బ్యూరో:** వికారాబాద్ జిల్లా యాలాల మండల పరిధిలోని దౌలాపూర్, చెన్నారం గ్రామాలలో 73ఏండ్లుగా దళిత,పేదలు ప్రభుత్వ భూముల్లో పట్టాలు కలిగి సాగులో ఉన్నారు.కాగా ప్రభుత్వం అభివృద్ధి పేరుతో పేదల భూములను బలవంతంగా తీసుకొని అన్యాయం చేస్తుందనీ, ఇప్పటికీ అనేకసార్లు మండల డివిజన్ అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని,2013 భూ యాక్ట్ ప్రకారం మూడు రెట్ల పరిహారంతో పాటు ఇతర చోట భూమి ఇవ్వాలని,కుటుంబంలో ఒకరికి చొప్పున ఉద్యోగం ఇవ్వాలన డిమాండ్ చేస్తూ శనివారం జిల్లా కలెక్టర్ కు కెవిపిఎస్,ప్రజా సంఘాల ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు యు బుగ్గప్ప,రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఆర్ మహిపాల్ మాట్లాడుతూ... వికారాబాద్ యాలాల మండలం దౌలపూర్ రెవెన్యూ గ్రామ పరిధిలో ని సర్వేనెంబర్ 73 లో చెన్నారం,దౌలాపూర్ గ్రామాల దళిత,వడ్డె కులస్తుల రైతులకు 25 ఎకరాల భూమిని అప్పటి ప్రభుత్వం 1980 సంవత్సరంలో సాగు చేసుకోవడానికి 11మంది కుటుంబాలకు 2 ఎకరాల చొప్పున పట్టాలు భూపంపిణి చేయడం జరిగింది. రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లాలో అభివృద్ధిపైతో పేద,దళిత రైతుల భూమిని దౌర్జన్యంగా కబ్జా చేసి రైతులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా,ఇంటిగ్రెటెడ్ స్కూల్ నిర్మాణం పేరుతో రైతుల పొలాల నుండి పూర్తిగా ఎర్రమట్టిని తరలించి,దళితుల భూమిని సాగు చేసుకోవడానికి వీలు లేకుండా చేసి భూమిని గుంజుకునే ప్రయత్నం చేస్తున్నారు.కావున రైతులకు మూడు రెట్ల నష్టపరిహారంతో పాటు ఇతర చోట భూమి కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గోపాల్ రెడ్డి, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సతీష్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎం సుదర్శన్,కెవిపిఎస్ నాయకులు కోళ్ల గోపాల్,బక్కని రాజు వడ్డే, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు లాలయ్య, జోగు లాలయ్య, వ్యాకస నాయకులు చ ంద్రయ్య, చ ంద్రమ్మ, అ ంజిల మ్మ, వెంక ట య్య, పెద్ద వెంకటయ్య మన్యప్ప,వెంకటయ్య, బాలరాజ్, సత్యమ్మ,అంజిలమ్మ, అమృతమ్మ, తదితర రైతులు పాల్గొన్నారు.

# ఆగస్టు 4న మండల సర్వసభ్య సమావేశం

- అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలి
- ఎంపీడీవో క్రాంతికుమార్
- మధ్యాహ్నం 2:30 గంటలకు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సమావేశం
- తాగునీరు నుంచి విద్య వరకు పలు కీలక అంశాలపై సమీక్ష



**ప్రజా వాయిస్, పెద్ద శంకరంపేట:** మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని ఆగస్టు 4న మధ్యాహ్నం 2:30 గంటలకు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు ఎంపీడీవో క్రాంతికుమార్ తెలిపారు. ఈ సమావేశంలో తాగునీటి సరఫరా, పారిశుధ్యం, ఉపాధి హామీ పథకం, గ్రామపంచాయతీల అభివృద్ధి పనులు, రహదారులు, విద్యుత్, వైద్య సేవలు, విద్య, వీధి దీపాలు తదితర ప్రజా సమస్యలు, అభివృద్ధి అంశాలపై సమగ్రంగా సమీక్ష నిర్వహించనున్నట్లు వెల్లడించారు.సమావేశానికి సంబంధిత అన్ని శాఖల అధికారులు తమ శాఖల పురోగతి నివేదికలతో తప్పనిసరిగా హాజరుకావాలని ఎంపీడీవో సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి సమన్వయంతో పనిచేసేలా అవసరమైన నిర్ణయాలు తీసుకునే అవకాశముందని తెలిపారు.

# సంక్షోభంలో బత్తాయి సాగు





- అస్థిత్వం కోసం నల్గొండ రైతు పోరాటం
- ఒకప్పుడు దేశానికే దిక్సూచిగా నిలిచిన నల్గొండ బత్తాయి
- నేడు విధానపరమైన వైఫల్యాలు, మార్కెట్ దోపిడీ

ప్రభుత్వ నిర్లక్ష్యంతో అస్థిత్వం కోసం పోరాడాల్సిన పరిస్థితి వచ్చింది ఒకప్పుడు నల్గొండ అంటే బత్తాయి... బత్తాయి అంటే నల్గొండ అనే స్థాయిలో దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన ఈ నేల నేడు తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. వేలాది రైతు కుటుంబాలకు జీవనాధారంగా, లక్షలాది వ్యవసాయ కార్మికులకు ఉపాధి వనరుగా, గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలిచిన బత్తాయి సాగు నేడు అస్తిత్వ పోరాటం చేస్తోంది. ఒకప్పుడు రైతు ఇంట్లో సిరులు కురిపించిన ఈ పంట, ఇప్పుడు అప్పులు, నష్టాలు, నిరాశలకు ప్రతీకగా మారింది.ఇది కేవలం ఒక పంట సంక్షోభం కాదు. వ్యవసాయ విధానాల్లోని లోపాలు, మార్కెట్ వ్యవస్థ వైఫల్యం, ప్రభుత్వ నిర్లక్ష్యం, రైతు పట్ల పాలకుల నిరాసక్తతకు ఇది ప్రత్యక్ష నిదర్శనం. ఒక ప్రాంత ఆర్థిక వ్యవస్థను నిలబెట్టిన పంట క్షీణిస్తుంటే, దాని ప్రభావం రైతు కుటుంబాలకే పరిమితం కాదు. గ్రామీణ జీవన విధానంపైనా, ఉపాధిపైనా, రాష్ట్ర ఉద్యాన రంగంపైనా తీవ్ర ప్రభావం చూపుతుంది.

### వైభవం నుంచి పతనం వరకు...

ఒకప్పుడు ఉమ్మడి నల్గొండ జిల్లాలో సుమారు 4.5 లక్షల ఎకరాలకు పైగా బత్తాయి సాగు విస్తరించి ఉండేది. దేశంలోనే నాణ్యమైన బత్తాయి ఉత్పత్తికి ఈ ప్రాంతం చిరునామాగా నిలిచింది. దేశంలోని పలు రాష్ట్రాలకు, విదేశాలకు కూడా ఇక్కడి నుంచి బత్తాయి ఎగుమతులు జరిగేవి.ప్రత్యక్షంగా, పరోక్షంగా లక్షలాది మందికి ఉపాధి కల్పించిన ఈ రంగం, నేడు 40 వేల ఎకరాల లోపే పరిమితమవడం ఉద్యాన రంగానికి తీవ్రమైన హెచ్చరిక. వేలాది ఎకరాల్లో బత్తాయి తోటలు నరికివేయబడ్డాయి. రైతులు ప్రత్యామ్నాయ పంటల వైపు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇది ప్రకృతి సృష్టించిన సంక్షోభం కాదు... విధానాల వైఫల్యం, మార్కెట్ నిర్లక్ష్యం సృష్టించిన సంక్షోభం.

### పామాయిల్ కు ప్రాధాన్యం... బత్తాయికి ప్రోత్సాహం ఎక్కడ?

ప్రస్తుతం ప్రభుత్వం, ఉద్యాన శాఖ పామాయిల్ సాగు విస్తరణపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నాయి. కొత్త పంటలను ప్రోత్సహించడం అవసరమే. అయితే దశాబ్దాలుగా నల్గొండ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలిచిన బత్తాయి సాగు పునరుద్ధరణకు అదే స్థాయిలో ప్రాధాన్యం కనిపించడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.నాణ్యమైన మొక్కల సరఫరా, వైరస్ నియంత్రణ, శాస్త్రీయ సాగు పద్ధతులు, తోటల పునరుద్ధరణ, పరిశోధన, కోల్డ్‌చైన్, ప్రాసెసింగ్ పరిశ్రమలు, ఎగుమతి ప్రోత్సాహం వంటి అంశాల్లో సమగ్ర కార్యాచరణ లేకపోవడం సమస్యను మరింత తీవ్రతరం చేస్తోంది.

### ఎస్ ఎల్ బీసీ బత్తాయి మార్కెట్... ఇంకా నెరవేరని రైతు కల

నల్గొండ ఎస్‌ఎల్‌బీసీ ప్రాంతంలో ప్రత్యేక బత్తాయి మార్కెట్ ఏర్పాటు చేసినప్పటికీ, బత్తాయి క్రయవిక్రయాలకు సంబంధించిన పూర్తి స్థాయి కార్యకలాపాలు ఇప్పటికీ ప్రారంభం కాలేదు. రైతులు ఎన్నోసార్లు ప్రభుత్వానికి, ప్రజాప్రతినిధులకు, అధికారులకు వినతిపత్రాలు ఇచ్చినా, ఆశించిన స్థాయిలో చర్యలు కనిపించలేదు.మార్కెట్ లేక రైతు ఇప్పటికీ దళారులపైనే ఆధారపడాల్సి వస్తోంది. రైతు పండించిన పంటకు ధర నిర్ణయించే హక్కు రైతుకే లేకపోవడం ఈ వ్యవస్థలోని అతిపెద్ద విషాదం.

### దళారుల చేతుల్లో ధరలు... నష్టాల్లో రైతులు

బత్తాయి ధరను నిర్ణయించేది రైతు కాదు... దళారులే అన్న విమర్శ చాలా కాలంగా వినిపిస్తోంది. ఏడాది పొడవునా కష్టపడి పండించిన పంటకు గిట్టుబాటు ధర దక్కక రైతు నష్టాల్లో కూరుకుపోతుంటే, మధ్యవర్తులే భారీ లాభాలు ఆర్జిస్తున్నారు.పారదర్శక మార్కెట్ లేకపోవడం, నిల్వ సదుపాయాలు లేకపోవడం, ప్రాసెసింగ్ యూనిట్లు అందుబాటులో లేకపోవడం రైతును మరింత బలహీనంగా మారుస్తున్నాయి.

### పెరిగిన పెట్టుబడి... కూలిపోతున్న రైతు ఆర్థిక వ్యవస్థ

ఎరువులు, పురుగుమందులు, కూలీల వేతనాలు, విద్యుత్, సాగునీటి, రవాణా ఖర్చులు విపరీతంగా పెరిగాయి. మరోవైపు మార్కెట్‌లో ధరలు పడిపోవడంతో రైతు ఆదాయం తగ్గిపోయింది.బ్యాంకు రుణాలు, ప్రైవేట్ అప్పులు, బంగారం తాకట్టు... ఇవే నేటి బత్తాయి రైతు జీవితాన్ని నిర్వచిస్తున్న వాస్తవాలు. పంట కంటే అప్పులే పెద్ద భారం కావడంతో అనేక మంది రైతులు తమ తోటలను నరికివేసి ఇతర పంటల వైపు వెళ్లిపోతున్నారు.

### వ్యవస్థ మొత్తం స్పందించాల్సిన సమయం

బత్తాయి సాగును కాపాడాలంటే రైతు ఒక్కరి కృషి సరిపోదు. ప్రభుత్వం, ఉద్యాన శాఖ, వ్యవసాయ విశ్వవిద్యాలయాలు, పరిశోధనా సంస్థలు, మార్కెటింగ్ శాఖ, ప్రాసెసింగ్ పరిశ్రమలు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో ముందుకు రావాలి.

### తక్షణం చేపట్టాల్సిన చర్యలు -

ఎస్‌ఎల్‌బీసీ ప్రాంతంలో పూర్తి స్థాయి సమీకృత బత్తాయి మార్కెట్‌ను వెంటనే ప్రారంభించాలి.– బత్తాయికి గిట్టుబాటు ధర భరోసా కల్పించే విధానాన్ని అమలు చేయాలి.– దళారుల ఆధిపత్యాన్ని అరికట్టి పారదర్శక మార్కెటింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయాలి.– తోటల పునరుద్ధరణకు ప్రత్యేక సబ్సిడీలు, వడ్డీలేని రుణాలు అందించాలి.– వైరస్ నియంత్రణ, అధిక దిగుబడి రకాల అభివృద్ధికి ప్రత్యేక పరిశోధన కేంద్రం ఏర్పాటు చేయాలి.– జ్యూస్ ప్రాసెసింగ్ యూనిట్లు, కోల్డ్ స్టోరేజీలు, ప్యాకింగ్ కేంద్రాలు, ఎగుమతి సదుపాయాలు ఏర్పాటు చేయాలి.– "నల్గొండ బత్తాయి పునరుజ్జీవన మిషన్" పేరుతో ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను ప్రభుత్వం ప్రకటించాలి.

### బత్తాయిని కాపాడటం... తెలంగాణ ఉద్యాన రంగాన్ని కాపాడటమే

నల్గొండలో బత్తాయి సాగు క్షీణించడం అంటే కేవలం ఒక పంట తగ్గిపోవడం కాదు. అది వేలాది రైతు కుటుంబాల జీవనాధారం కోల్పోవడం, లక్షలాది వ్యవసాయ కార్మికుల ఉపాధి దెబ్బతినడం, ఒక ప్రాంత గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలహీనపడడం.ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి బత్తాయి రైతుకు మార్కెట్ భరోసా, గిట్టుబాటు ధర, శాస్త్రీయ సహాయం, ఆర్థిక రక్షణ కల్పించాలి. రైతు పండించిన పంటకు గౌరవప్రదమైన ధర దక్కినప్పుడే వ్యవసాయానికి భవిష్యత్తు ఉంటుంది.నల్గొండ బత్తాయిని కాపాడటం అంటే ఒక పంటను కాపాడటం కాదు... వేలాది రైతు కుటుంబాల భవిష్యత్తును, ఒక ప్రాంత ఆర్థిక వ్యవస్థను, తెలంగాణ ఉద్యాన రంగ అస్థిత్వాన్ని కాపాడటమే.



## కోవత్తులతో నివాళులర్పించిన టిఆర్ఎస్ కార్యకర్తలు

**ప్రజా వాయిస్ నర్సంపేట** చెన్నారావుపేట మండలం సామాజిక తెలంగాణఎల్లయ్యగూడెం గ్రామంలో మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి.కి కోవత్తులతో నివాళులర్పించిన బి ఆర్ ఎస్ కార్యకర్తలు నిన్న యశోద హాస్పిటల్ లో గుండెపోటుతో మరణించిన నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మరణం మర్చిపోలేని సంఘటనగా మండల నాయకుడు మనోజ్ కుమార్ మాట్లాడుతూ తను చేసిన నర్సంపేట నియోజకవర్గం అభివృద్ధి పనులను స్మరించుకుంటూ నర్సంపేట నియోజకవర్గం ప్రజల కోసం మెడికల్ కాలేజీని తీసుకొచ్చిన ఘనత పెద్ది సుదర్శన్ రెడ్డి కొని ఆడారు అదేవిధంగా ప్రజల కోసం పాకాల సరస్సుకు గోదావరి నీళ్లు తీసుకొచ్చి రైతుల కష్టాలు తీర్చారు అదేవిధంగా తాను తెలంగాణ తొలి ఉద్యమకారుడిగా పని చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎదురుబోయిన సాంబయ్య మంద రవికుమార్.మంద సంతోష్. వేముల రాఘవేంద్ర.దోమ మహేందర్ .రాహుల్ గాంధీ సంజయ్ గాంధీ చరణ్ రాకేష్ రాయపూరి సమ్మయ్య కుక్కల రామచంద్రు తదితరులు పాల్గొన్నారు

## శంకుస్థాపనలకే కాదు.. గడువులోపు పనులు పూర్తి చేయడమే మా లక్ష్యం

- ప్రతి డివిజన్ అభివృద్ధే ధ్యేయం.
- ప్రజల సహకారంతో వరంగల్ పశ్చిమను ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతా
- రూ.1.49 కోట్లతో 49వ డివిజన్ లో రోడ్లు, డ్రైనేజీ పనులకు శంకుస్థాపన ఎమ్మెల్యే నాయిని



**ప్రజా వాయిస్ హన్మకొండ జిల్లా ప్రతినిధి** వరంగల్ పశ్చిమ నియోజకవర్గం 49వ డివిజన్ పరిధిలో సుమారు రూ.1.49 కోట్ల వ్యయంతో చేపట్టనున్న అంతర్గత రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులకు వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, తాము కేవలం శంకుస్థాపనలు చేసి శిలాఫలకాలు ఏర్పాటు చేసే రాజకీయాలకు పరిమితం కాదని, ప్రతి పనిని నిర్దిష్ట గడువులో పూర్తి చేయించడమే తమ లక్ష్యమని అన్నారు.

వారం, పది రోజులు లేదా నెల రోజులకు మించకుండా పనులను పూర్తి చేసేలా అధికారులతో నిరంతరం సమీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు.నియోజకవర్గ అభివృద్ధే తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్న ఎమ్మెల్యే నాయిని,తాను ఎన్నికైన నాటి నుంచి ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు నిరంతరం ప్రజల్లోనే ఉంటూ అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తున్నానని చెప్పారు. ప్రతి డివిజన్‌కు కోట్ల రూపాయల అభివృద్ధి నిధులను కేటాయించి మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని వెల్లడించారు.ప్రజలు తనపై ఉంచిన నమ్మకానికి రుణపడి ఉన్నానని, ఆ రుణం తీర్చుకునేందుకు అంకితభావంతో పనిచేస్తున్నానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజల సహకారం ఎంతో అవసరమని, సమస్యలు ఎదురైనప్పుడు రాజకీయాలకు అతీతంగా వాటి పరిష్కారానికి అందరూ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు.ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, ప్రజలు ఇచ్చే సలహాలు, సూచనలను స్వాగతిస్తూ వాటిని పరిగణనలోకి తీసుకుని మరింత మెరుగైన అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఆందోల్ నియోజకవర్గం లో సర్ ప్రక్రియ పై బి ఎల్ ఎ లతో రాష్ట్ర మంత్రి దామోదర్ రాజనర్సింహ గారు సమావేశం

- ఆందోల్ నియోజకవర్గం లో 99 శాతం సర్ ప్రక్రియ పూర్తి
- SIR విజయవంతం కావటానికి కష్టపడి పనిచేసిన బి ఎల్ ఎ లకు మంత్రి ప్రశంసలు
- అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు పొందాలన్నారు
- ఆందోల్ నియోజకవర్గంలో 100 శాతం సర్ లో ఓటర్ల నమోదు లక్ష్యంగా బి ఎల్ ఎ లు కృషి చేయాలి
- మంత్రి శ్రీ దామోదర్ రాజనర్సింహ బూత్ లెవెల్ ఏజెంట్స్ లకు పిలుపు.
- త్వరలో బూత్ లెవెల్ ఏజెంట్స్ లకు అభినందన సభ.

**ప్రజా వాయిస్ సంగారెడ్డి :** రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ గారు ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్ ) కార్యక్రమాన్ని విజయవంతం పై ఆందోల్ నియోజకవర్గం లోని మునిపల్లి, రాయికోడ్, ఆందోల్, పుల్కల్ , చౌటకూర్, రేగోడ్, రాయికోడ్ , వట్పల్లి, అల్లదుర్గ్, మండలాల బి ఎల్ ఎ లు , మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, ముఖ్యనాయకులతో సంగారెడ్డి లోని తన నివాసంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్ ) కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో బూత్ లెవల్ ఇంచార్జి లు ఎంతో కష్టపడి 99 శాతం విజయవంతం చేశారన్నారు. మంత్రి శ్రీ దామోదర్ రాజనర్సింహ. కాంగ్రెస్ పార్టీ బూతు లెవెల్ ఏజెంట్స్ బూతుల వారిగా నమోదు కాని ఓటర్లు వివరాలు వెంటనే సేకరించి 100 శాతం సర్ ను నియోజకవర్గం లో పూర్తి చేయాలని బి ఎల్ ఎ లను కోరారు. ఓటర్ ల ఎన్యూమరేషన్ ఫారాలను ఓటర్ లకు అందించి ఓటు నమోదు కు అవసరమైన సహాయం అందించాలని మంత్రి సూచించారు. ఈ సందర్భంగా అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు పొందాలని కోరుకున్నారు. అందుకు అవసరమైన అవగాహనను ఓటర్లకు కల్పించేలా బి ఎల్ ఎ లు కృషి చేయాలన్నారు. ఓటర్ల తో సమన్వయ చేసుకొని గడువులోగా సర్ ప్రక్రియను 100 శాతం పూర్తిచేసి ఎన్యూమరేషన్ ఫారాలను డిజిటలైజ్ కోసం బూత్ లెవెల్ అధికారుల లకు అందించాలన్నారు.



## నరేష్ ను సన్మానించిన డా. శ్రీనివాస్ రెడ్డి




**ప్రజావాయిస్,మాడ్గులపల్లి:** డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ –పిహెచ్ డి, విజయవంతంగా పూర్తి చేసిన మాడ్గుల పల్లి మండలం తోపుచర్ల గ్రామ పంచాయతీ కార్యదర్శి పూసపాటి నరేష్ ను శనివారం తోపుచర్ల గ్రామ పంచాయతీ కార్యాలయంలో మండల కాంగ్రేస్ పార్టీ సీనియర్ నాయకులు డా. ఎరెడ్ల శ్రీనివాస్ రెడ్డి మర్యాద పూర్వకంగాకలిశారు.ఈసందర్భంగా పంచాయతీ కార్యదర్శి పూసపాటి నరేష్ కు డా. ఎరెడ్ల శ్రీనివాస్ రెడ్డి శాలువా కప్పి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలుతెలిపారు .ఈకార్య క్రమంలోగ్రామపంచాయతీ మల్టీ వర్కర్స్ బొమ్మపాలెం వెంకటయ్య, వల్లపు దాస్ అజయ్ కుమార్ తదితరులుపాల్గొన్నారు.అదే విధంగా బీఎస్ఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రణవ్, ఆధ్వర్యంలో పి హెచ్ డి పూర్తిచేసిన పంచాయతీ కార్యదర్శి నరేశ్ ను శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో భీమ్ సోల్జర్స్ ఫౌండేషన్,జాయింట్ సెక్రటరీ శ్రీకాంత్,ఉపసర్పంచ్ వల్లెపు నరేష్, నూకపంగ నరేష్, చంటి, నవీన్, సందీప్, శేషన్,జి పి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## రైస్ మిల్లుల యజమానులపై కఠిన చర్యలు తీసుకోవాలి

- సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి డిమాండ్

**ప్రజా వాయిస్ హన్మకొండ జిల్లా ప్రతినిధి** హనుమకొండ జిల్లాలో రాష్ట్ర ప్రభుత్వం వేల కోట్లు వెచ్చించి రైతుల దగ్గర నుంచి కనీస మద్దతు ధరకు సేకరించిన వరి ధాన్యాన్ని కొంతమంది రైస్ మిల్లుల యజమానులు వారికి ఉన్న పలుకుబడిని ఆసరా చేసుకుని నొక్కేస్తున్నారని, తక్షణమే జిల్లాలో ఉన్న అన్ని మిల్లులపై విజిలెన్స్ అధికారుల చేత రైడింగ్స్ జరిపించి వరి ధాన్యం నిలువలను , మిల్లు యాజమాన్యం నొక్కేసిన ధాన్యం వివరాలను ప్రజల ముందు ఉంచాలని భారత కమ్యూనిస్టు పార్టీ హనుమకొండ జిల్లా సమితి కార్యదర్శి కర్రె బిక్షపతి జిల్లా కలెక్టర్ ను డిమాండ్ చేశారు.శనివారం పార్టీ జిల్లా నాయకుల బృందంతో వెళ్లి అడిషనల్ కలెక్టర్ రవిని కలిసి సమస్య తీవ్రతను విన్నవించారు. జిల్లాలో 2025 –26 ఖరీఫ్ సీజన్ లో 60 రైస్ మిల్లులు 46వేల 50 మెట్రిక్ టన్నుల విలువైన వరి ధాన్యం సిఎంఆర్ బకాయి ఉన్నారని, రబీ సీజన్లో 45 మిల్లులు 10,6336 మెట్రిక్ టన్నుల వరి ధాన్యం పెండింగ్ లో ఉందని, ఖరీఫ్లో 31 శాతం, రబీ లో 62 శాతం సీఎంఆర్ బకాయి మిల్లుల్లో ఉందని, ఈ పెండింగ్ బకాయిగా ఉన్న సీఎంఆర్ విలువ సుమారు 360 కోట్లు చేస్తుందని, ఇంత పెద్ద మొత్తంలో జిల్లాలో మిల్లులు ప్రభుత్వానికి అన్యాయం చేస్తుంటే జిల్లా అధికార యంత్రాంగం ఏం చేస్తున్నట్టు అని ఈ సందర్భంగా కర్రె బిక్షపతి జిల్లా అధికారులను ప్రశ్నించారు. తక్షణమే బకాయి ఉన్న మిల్లులన్నింటిని తనిఖీ చేసి రికవరీ చేయాలని, వరి ధాన్యాన్ని అమ్ముకున్న నెల్లులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి అమ్ముకున్న ధాన్యానికి ఖరీదు కట్టి వసూలు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఇప్పటికే రైతాంగం వచ్చీరాని కాలంతో అవస్థలు పడుతూ తక్కువ దిగుబడితో అప్పుల పాలవుతుండగా తరుగు పేరుతోకొంత, సమయానికి డబ్బులు రాకపోవడం వల్ల మరికొంత ఇలా రకరకాలుగా మోసపోతూనే ఉన్నారని, ప్రభుత్వం కూడా ఈ ప్రజల సొమ్మును మిల్లర్లు తింటుంటే చూస్తూ ఎలా ఊరుకుంటుందని విమర్శించారు. రాబోయే వారం రోజుల్లో జిల్లాలో ఉన్న రైస్ మిల్లులు బకాయిపడ్డ మొత్తం ధాన్యాన్ని సంబంధించిన వివరాలను ప్రజల ముందు ఉంచాలని లేనియెడల సిపిఐ ఆధ్వర్యంలో ప్రజల్ని రైతాంగాన్ని సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ప్రభుత్వ సొమ్మును కాపాడడంలో విఫలమవుతున్న సివిల్ సప్లై అధికారుల పైన, మిల్లు యాజమాన్యానికి సహకరిస్తున్న వారిపైన కఠిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా కోరారు. జిల్లా జాయింట్ కలెక్టర్ స్పందిస్తూ వాస్తవంగా జిల్లాలో నీ మిల్లుల అవకతవకలు జరుగుతున్నాయని, శీఘ్రగతిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వెంట పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎదునూరి వెంకటరాజం, జిల్లా సమితి సభ్యులు వేల్పుల సారంగపాణి, నాయకులు ఆలకుంట మల్లయ్య, నోముల కిషోర్ తదితరులు పాల్గొన్నారు.




# ప్రభుత్వ భూములపై కబ్జాలా..?

- కాగజ్ నగర్ ఎన్ జి ఓ కాలనీలో ఆరోపణలు

**ప్రజా వాయిస్ కగజ్ నగర్** కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ మండలంలోని ఎన్జీవో కాలనీలో ప్రభుత్వ భూములు క్రమంగా ఆక్రమణలకు గురవుతున్నాయనే ఆరోపణలు స్థానికంగా చర్చనీయాంశమయ్యాయి. పాలె ప్రకృతి వనం పరిసరాలతో పాటు నూతన గ్రామ పంచాయతీ కార్యాలయం సమీపంలోని ప్రభుత్వ భూములను కొందరు ఆక్రమించి, వాటిపై అక్రమంగా హక్కులు పొందుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.స్థానికుల కథనం ప్రకారం, ప్రభుత్వ భూములపై నిర్మించిన ఇళ్లకు ఇంటి నంబర్లు మంజూరు కావడంతో పాటు విద్యుత్ తదితర మౌలిక సదుపాయాలు కూడా కల్పిస్తున్నారని పేర్కొంటున్నారు. దీంతో ఆక్రమణలకు మరింత ప్రోత్సాహం లభిస్తోందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొంత భూమి చేతులు మారుతూ విక్రయాలు కూడా జరుగుతున్నాయని ఆరోపిస్తున్నారు.ప్రభుత్వ భూముల రక్షణ, ఆక్రమణల నివారణ బాధ్యత రెవెన్యూ, పంచాయతీ శాఖలపై ఉన్న నేపథ్యంలో ఈ ఆరోపణలపై సమగ్ర విచారణ చేపట్టి, ప్రభుత్వ భూముల వివరాలను ప్రజలకు వెల్లడించాలని స్థానికులు కోరుతున్నారు. ప్రభుత్వ భూములపై నిర్మాణాలు, ఇంటి నంబర్ల మంజూరు, ఇతర అనుమతులు నిబంధనల ప్రకారమే జరిగాయా లేదా అనే అంశంపై సంబంధిత అధికారులు స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడుతున్నారు.

# దళారి వ్యవస్థ సుప్రీమంటా!?

- మండలంలో సిండికేట్ ల హవానే కొంప ముంచుతుంది
- వారి నిర్ణయించిన రేట్లకే విక్రాయలు జరగాలంటూ ఆంక్షలు!
- మహిళల తాళిబొట్లు తెగేందుకు కారణం దళారు వ్యవస్థ అంటూ మండిపాటు?
- జాడ లేని ఎక్స్చేంజి వ్యవస్థ శాఖను నియమించాలంటూ విజ్ఞప్తి!
- ఇదెక్కడ పాపం రా నాయనా అంటూ రోదిస్తున్న మహిళా సంఘాలు
- అయ్యా జిల్లా కలెక్టర్ సాబ్ మా మండలం వైపు కాస్తంత చూడరు మరి?



**ప్రజా వాయిస్ అశ్వారావుపేట** మండలంలో మద్యం సిండికేట్ దళారి వ్యవస్థ సుప్రీం గా మారడంతో మహిళల సంసారంలో కుంపట పెట్టినంత పని అవుతుంది మధ్యతరగతి కుటుంబాలకు సంబంధించిన మగవారు రోజువారి పని దినాలలో వేతనాన్ని బెల్ట్ షాపులు నందు సమర్పించుకోవడంతో కుటుంబాలలో కలహాలు ఏర్పడి భార్య భర్తలకు గొడవలు జరగటమే కాకుండా మగవారు ప్రాణత్యాగాలు సైతం చేసుకుంటున్న సంఘటనను అనేకంగా కనిపిస్తున్నాయి దళారి వ్యవస్థ రేట్లు పెంచడంతో కటికి నిరుపేదలు మద్యానికి బానిసై ఎవరికి నివాసంలో ఉన్న వస్తువులను సైతం తాకట్టు పెట్టి మద్యాన్ని కొనుగోలు జరుపుకొని మగువులపై తగాదాలకు దిగే వాతావరణాన్ని ఏర్పాటు చేసుకుంటున్నారు నిజానికి బెల్టు షాపులపై దాడులు నిర్వహించి కఠిన చర్యలు తీసుకోవాల్సిన ఎక్సైజ్ శాఖ మండలంలో లేకపోవడంతో వారి ఆగడాలకు హద్దు అదుపు లేకుండా పోతుందని మహిళా సంఘాలు సైతం మండిపడుతున్నాయి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గం లోని ములకలపల్లి, చంద్రుగొండ. వంటి ప్రాంతాల్లో కొందరు గిరిజనేతరులు ప్రభుత్వం మద్యం షాపులను దక్కించుకొని సిండికేట్ గా ఏర్పడి అధిక రేట్లు నిర్ణయించి భారీ స్థాయిలో పేదోడు రక్తాన్ని పీల్చేస్తున్నారు నిజానికి ప్రభుత్వం నిబంధన ప్రకారం ప్రభుత్వం నిర్ణయించిన ధరలకంటే అధికంగా విక్రయించరాదని నిబంధన ఉన్నప్పటికీ దళారి వ్యవస్థ మాత్రం ఆయా మండల్ మండలంలో సుప్రీం లా ప్రవర్తిస్తూ వారి నిర్ణయించిన రేట్లకు వినియోగదారుడు విక్రయించాలంటూ నిబంధనలను ఏర్పాటు చేస్తున్న స్పందించాల్సిన శాఖ మాత్రం మౌనవయిస్తుందని దీని వెనకాల ముడుపులకు దాసోహమై ఇటువంటి విధానాన్ని అధికారులు అమలు చేస్తున్నారన్న వాదనా లేకపోలేదు ఏది ఏమైనా మద్యానికి బానిసైన మధ్యతరగతి కుటుంబాలే ఎక్కువగా రోడ్లు పడుతున్నాయని బడాబాబులు మాత్రం మద్యం ఎం ఆర్ పి రేట్లకే విక్రయాలు జరుగుతున్నాయని ప్రచారం లేకపోలేదు ఏది ఏమైనా నియోజకవర్గం లోని ములకలపల్లి చంద్రుగొండ వంటి ప్రాంతాలలో మద్యం సిండికేట్ వ్యవస్థ ఓ దళారి వ్యవస్థగా మారి సుప్రీం లా శాసిస్తున్నారని ఇప్పటికైనా అధికార యంత్రాంగం స్పందించాలంటూ ప్రజానీకం మొరపెట్టుకుంటున్న అధికారులు మాత్రం స్పందించే పరిస్థితి కనిపించడం లేదంటూ వాపోతున్నారు.




## గ్రామాల్లో ఏరులై పారుతున్న మద్యం?

పంచాయితీ మంచినీటిని సరఫరా చేస్తుందో లేదో తెలియదు కానీ దళారి వ్యవస్థ మాత్రం మద్యాన్ని పూర్వ ఇంటింటికి డోర్ డెలివరీ అంటూ ప్రచారం చేస్తూ యువకులకు అంటగట్టి అధిక ధరలకు విక్రయాలు జరిపిస్తున్నారు గ్రామాలలో ఎక్కువగా ఇటువంటి మద్యానికి యువత బానిసై కుటుంబ కలహాలు ఏర్పడి ఆత్మహత్యలు కూడా చేసుకుంటున్న ఘటన లేకపోలేదు నిజానికి ప్రభుత్వం నిబంధన ప్రకారం 14 సంవత్సరాల నుండి 20 సంవత్సరాల యువకులకు మద్యం విక్రయించరాదని నిబంధనలు ఉన్నప్పటికీ అంగట్లో సరుకులు లాగా మద్యం బాటిల్లను యువకులకు అందించటం సర్వసాధారణమైంది ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి ములకలపల్లి అన్నపరెడ్డిపల్లి వంటి మండలాలకు ఎక్స్చేంజి శాఖను నియమించి విధులు సక్రమంగా నిర్వహించే విధంగా చర్యలు చేపడితే యువత చెడుదారి పట్టే ప్రమాదం నుండి నివారణ చేపట్టే అవకాశాలు ఉంటాయని అన్నపరెడ్డిపల్లి ములకలపల్లి మండల ప్రజలు హర్షిస్తున్నారు

# ప్రభుత్వ భూమిలో అక్రమ రహదారిపై కూల్చివేతలు

- ప్రభుత్వ భూమి ఆక్రమిస్తే కఠినచర్యలు తప్పవు
- తహసిల్దార్ యాదగిరెడ్డి

**మేడ్చల్ జిల్లా, కీసర** /ప్రజా వాయిస్ : మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా కీసర మండలం చీర్యాల–యాద్గార్‌పల్లి శివారులో ప్రభుత్వ భూమి ఆక్రమణ ఫిర్యాదులపై అధికారులు చర్యలు చేపట్టారు. ప్రభుత్వ భూమిలో వెంచర్‌కు రహదారి ఏర్పాటు చేశారనే ఆరోపణలపై రెవెన్యూ అధికారులు రంగంలోకి దిగి, తహసిల్దార్ యాదగిరి రెడ్డి ఆధ్వర్యంలో కూల్చివేతలు చేపట్టారు. స్థానికుల ఫిర్యాదులు నేపథ్యంలో రెవెన్యూ అధికారులు ప్రభుత్వ భూమిని పరిశీలించి, ఆక్రమణకు గురైనట్లు గుర్తించి. అక్రమణకు గురైన ప్రాంతంలో ఏర్పాటు చేసిన రహదారిని జేసీబీల సహాయంతో కూల్చివేతలు జరిపారు.ప్రభుత్వ భూములపై ఎలాంటి ఆక్రమణలను సహించబోమని తహసిల్దార్ తెలిపారు. ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తప్పవని అన్నారు. చట్టప్రకారం చర్యలు ఉంటాయన్నారు. ప్రభుత్వ భూముల పరిరక్షణలో రాజీ ఉండదని, అవసరమైతే పూర్తి స్థాయి సర్వే నిర్వహించి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు పేర్కొన్నట్లు తెలిసింది. ఈ ఘటనతో ప్రభుత్వ భూములపై కన్నేసిన ఆక్రమణదారుల్లో కలవరం నెలకొంది. ప్రభుత్వ ఆస్తులను కాపాడేందుకు అధికారులు ఇదే తరహాలో కఠిన చర్యలు కొనసాగించాలని గ్రామస్థులు కోరుతున్నారు.





# డ్రగ్స్‌కు యువత దూరంగా ఉండాలి ఏసీపీ నర్సింలు

- ఎస్ ఎఫ్ ఐ ఆధ్వర్యంలో డ్రగ్స్ నిర్మూలన, మహిళల రక్షణపై పోస్టర్ ఆవిష్కరణ
- యువత డ్రగ్స్ కు దూరంగా ఉండాలని, మహిళలను గౌరవించాలని పిలుపు
- విద్యార్థులు, యువతలో చైతన్యం తీసుకురావడమే లక్ష్యం

**ప్రజా వాయిస్, గజ్వేల్** :డ్రగ్స్ వినియోగం యువత భవిష్యత్తును నాశనం చేస్తుంది. డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి, మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలి అని గజ్వేల్ ఏసీపీ కె. నర్సింలు అన్నారు. భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ ఎఫ్ ఐ) గజ్వేల్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో డ్రగ్స్ నిర్మూలన, మహిళలపై దాడుల అరికట్టుపై డివిజన్ వ్యాప్తంగా నిర్వహించనున్న అవగాహన సెమినార్ల పోస్టర్‌ను ఏసీపీ నర్సింలు చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ... డ్రగ్స్ వినియోగం యువత భవిష్యత్తును నాశనం చేస్తుందని, డ్రగ్స్ నిర్మూలన కార్యక్రమాల్లో ప్రజలందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. మహిళలపై దాడులను అరికట్టడానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని, సమాజంలో మహిళల పట్ల గౌరవ భావం పెంపొందించుకోవాలని సూచించారు. ఇలాంటి సామాజిక అవగాహన కార్యక్రమాలు అభినందనీయమని పేర్కొన్నారు. ఎస్ ఎఫ్ ఐ నాయకులు మాట్లాడుతూ... డ్రగ్స్ మహమ్మారి, మహిళలపై పెరుగుతున్న దాడులపై విద్యార్థులు, యువతలో చైతన్యం తీసుకురావడమే ఈ సెమినార్ల ప్రధాన ఉద్దేశమని, సమాజంలో సానుకూల మార్పు కోసం ప్రతి విద్యార్థి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎఫ్ ఐ మాజీ నాయకుడు సందబోయిన ఎల్లయ్య, డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు సుద్దాల వంశీ, కోనేరు ప్రవీణ్ కుమార్, నాయకురాళ్లు భవ్య, శృతి, నాయకులు ప్రవీణ్, చరణ్, తదితరులు పాల్గొన్నారు.

# గోపాలదీన్నే రిజర్వాయర్ నుంచి ఆయకట్టుకు సాగునీటి విడుదల

### గ్రామ సర్పంచ్ మీసాల పార్వతి, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు
### రైతులు నీటిని వృధా చేయకుండా సద్వినియోగం చేసుకోవాలి
### సర్పంచ్ మీసాల పార్వతి

ప్రజా వాయిస్.. వనపర్తి జిల్లారాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశాల మేరకు గోపాల్ దీన్నే రిజర్వాయర్ నుంచి ఆయకట్టుకు సాగునీటిని విడుదల చేసిన వీపనగండ్ల గ్రామ సర్పంచ్ మీసాల పార్వతమ్మ, ఉపసర్పంచ్ మధుగని బాలపీర్,ఎస్.రవీందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు, నీటిపారుదల శాఖ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ మాట్లాడుతూ,,, ప్రస్తుతం మంత్రి జూపల్లి కృష్ణారావు అమెరికా పర్యటనలో ఉన్నప్పటికీ, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సాగునీటి విడుదల చేపట్టాలని స్థానిక నాయకులకు ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు. అలాగే ఈ ఏడాది తక్కువ వర్షపాతం కారణంగా సాగునీటి కొరత ఏర్పడే అవకాశం ఉన్నందున, రైతులకు నిరంతరాయంగా సాగునీరు అందేలా చర్యలు కొనసాగించాలని గ్రామ నాయకులు మంత్రిని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు నక్క వెంకటయ్య, చిన్న ఉషయ్య, కె. బాలపీర్, తిరుపతి, వాటర్ కెనాల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా పరిషత్ పాఠశాలకు పెద్ద గ్యాస్ పొయ్యి విరాళం

- దివంగత గడ్డం ఆగమయ్య జ్ఞాపకార్థం దాతృత్వం
- దాతలను అభినందించిన ఉపాధ్యాయులు
- మధ్యాహ్న భోజన నిర్వహణకు ఉపయోగపడనున్న గ్యాస్ పొయ్యి
- విద్యార్థుల సంక్షేమానికి సహకరించిన దాతలు

**ప్రజా వాయిస్, పెద్ద శంకరంపేట:** పెద్దశంకరంపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలకు దివంగత గడ్డం ఆగమయ్య జ్ఞాపకార్థం ఆయన కుమారులు గడ్డం వెంకటేశం, గడ్డం మల్లేశం పెద్ద గ్యాస్ పొయ్యిని విరాళంగా అందజేశారు. పాఠశాలలో మధ్యాహ్న భోజనం త్వరగా సిద్ధం చేసేందుకు ఈ గ్యాస్ పొయ్యి ఎంతో ఉపయోగపడుతుందని ప్రధానోపాధ్యాయురాలు ఎన్. శిరీష తెలిపారు. విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ముందుకు వచ్చిన దాతల సేవాభావాన్ని ఆమె అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు దాతలకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఇటువంటి సేవా కార్యక్రమాలు మరెందరికో ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు.





# పోలీస్ నియామకాలపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి నిరుద్యోగ జేఏసీ వినతి

- వయోపరిమితి పెంపు, లాంగ్ జంప్ సడలింపు, ఖాళీల పెంపుపై కీలక ప్రతిపాదనలు
- సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజును కలిసిన జేఏసీ నాయకులు
- పోలీస్ నియామకాల్లో అభ్యర్థులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి విజ్ఞప్తి
- అభ్యర్థులకు మేలు జరిగేలా నిర్ణయం తీసుకుంటామని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి హామీ

**ప్రజా వాయిస్, హైదరాబాద్:**రాష్ట్రంలో పోలీస్ నియామక ప్రక్రియలో అభ్యర్థులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని రాష్ట్ర నిరుద్యోగ జేఏసీ నాయకులు శ్రీధర్ రెడ్డి మూల, చంద్రశేఖర్ చేపూరి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజును సచివాలయంలో కలిసి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా పోలీస్ నియామకాలకు సంబంధించిన గరిష్ట వయోపరిమితిని మరో రెండేళ్లు పెంచాలని, లాంగ్ జంప్ అర్హతను 4.0 మీటర్ల నుంచి 3.8 మీటర్లకు తగ్గించాలని, పోటీ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ఇదే నోటిఫికేషన్‌లో మరిన్ని ఖాళీలను చేర్చాలని కోరారు. అలాగే గ్రామీణ ప్రతిభావంతులైన అభ్యర్థులకు నష్టం కలిగిస్తోందని పేర్కొంటూ గత ప్రభుత్వం జారీ చేసిన జీవో ఎంఎస్ నెం.46ను రద్దు చేయాలని, వివిధ శాఖల ఉద్యోగ నియామక నోటిఫికేషన్లను త్వరితగతిన విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు.ముఖ్యమంత్రి, హోంమంత్రి కార్యాలయాలకు కూడా తమ వినతిని అందజేసిన జేఏసీ నాయకులు, నిరుద్యోగ యువతకు న్యాయం జరిగేలా ప్రభుత్వం సత్వర నిర్ణయం తీసుకోవాలని కోరారు.ఈ అంశాలపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు సానుకూలంగా స్పందించినట్లు జేఏసీ నాయకులు తెలిపారు. అభ్యర్థులకు మేలు జరిగే విధంగా ప్రభుత్వం తగిన నిర్ణయం తీసుకునే దిశగా పరిశీలిస్తామని ఆయన హామీ ఇచ్చినట్లు వెల్లడించారు.

# శిక్షణతో నేర్చుకున్నది తరగతి గదిలో కనిపించాలి

- ఎంఈఓమూడు రోజుల సమీకృత శిక్షణా కార్యక్రమం ముగింపు
- విద్యార్థి కేంద్రీత బోధనకు ప్రాధాన్యం ఇవ్వాలి
- అభ్యాస ఫలితాల మెరుగుదలకు కృషి చేయాలి

**ప్రజా వాయిస్ పెద్ద శంకరం పేట:** మూడు రోజుల పాటు నిర్వహించిన సమీకృత సేవాకాల శిక్షణా కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా నిర్వహించిన ముగింపు సమావేశంలో ఎంఈఓ మాట్లాడుతూ, శిక్షణలో ఉపాధ్యాయులు ప్రదర్శించిన ఆసక్తి, క్రమశిక్షణ, చురుకైన భాగస్వామ్యాన్ని అభినందించారు. శిక్షణలో నేర్చుకున్న నూతన బోధనా పద్ధతులు, సబ్జెక్టుపై అవగాహన, విద్యార్థి కేంద్రిత బోధన విధానాలను ప్రతి ఉపాధ్యాయుడు తన తరగతి గదిలో సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు.ప్రస్తుత విద్యా వ్యవస్థలో ఉపాధ్యాయుడి పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్న ఆయన, విద్యార్థుల్లో జ్ఞానంతో పాటు నైపుణ్యాలు, విలువలు పెంపొందించే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. పాఠాలు బోధించడం మాత్రమే కాకుండా ప్రతి విద్యార్థిని బాధ్యతగల పౌరుడిగా తీర్చిదిద్దడమే విద్య లక్ష్యమని తెలిపారు.ఈ శిక్షణను విజయవంతంగా నిర్వహించిన వనరుల బోధకులు, నిర్వాహకులు, సహకరించిన అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. శిక్షణలో పొందిన అనుభవాలను పాఠశాలల్లో అమలు చేసి విద్యార్థుల అభ్యాస ఫలితాలను మెరుగుపర్చేందుకు ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేయాలని పిలుపునిచ్చారు. చివరగా శిక్షణలో పాల్గొన్న ఉపాధ్యాయులను అభినందిస్తూ, వారి సేవాభావం, అంకిత భావం ఇలాగే కొనసాగాలని ఆకాంక్షించారు.



## బ్రెయిన్ స్ట్రోక్‌తో తిలక్ నగర్ వాసి మృతి

- బాధిత కుటుంబాన్ని పరామర్శించిన కోరుకంటి చందర్



**ప్రజా వాయిస్ గోదావరిఖని :**
గోదావరిఖని నగరంలోని తిలక్ నగర్‌కు చెందిన తాండ్ర శంకర్ ఇటీవల బ్రెయిన్ స్ట్రోక్‌కు గురై అకస్మాత్తుగా మృతి చెందడం పట్ల బీఆర్ఎస్ పార్టీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు, రామగుండం మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ ఇన్చార్జ్ కోరుకంటి చందర్ శంకర్ నివాసానికి చేరుకుని శోకసంద్రంలో ఉన్న మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ఆత్మీయ ధైర్యాన్ని అందించారు. ఈ కష్ట సమయంలో పార్టీ పరంగా అన్ని విధాలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.
ఈ పరామర్శ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ కర్క శ్రీనివాస్ (శీనన్న), నాయకులు పెంట రాజేష్‌తో పాటు పలువురు బీఆర్ఎస్ శ్రేణులు, నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## చిరునవ్వులు పూయించిన 'ఆపరేషన్ ముస్కాన్'

- 125 మంది చిన్నారుల రక్షణ...వీరిలో 116 మంది బాలురు, 9 మంది బాలికలు
- 89 మందిని తల్లిదండ్రులకు అప్పగింత, 36 మందిని బాలల సంరక్షణ గృహాలకు తరలింపు
- చిన్నారుల భద్రతే లక్ష్యం:జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా



**ప్రజావాయిస్/వికారాబాద్ జిల్లా బ్యూరో:**
వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా అన్నీ శాఖల సమన్వయంతో ఆపరేషన్ ముస్కాన్–XII కార్యక్రమాన్ని విజయ వంతంగా నిర్వహించడం జరిగిందనీ,బాల కార్మికత్వం, బాల్య వివాహాలు, భిక్షాటన, విద్యకు దూరమైన చిన్నారులను గుర్తించి రక్షించేందుకు జిల్లా పోలీసులు సంబంధిత శాఖలతో సమన్వయంగా విస్తృత చర్యలు చేపట్టినట్టు జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. గత నెల మొదటి నుండి జూలై 31 వరకు జిల్లాలో మొత్తం 125 మంది చిన్నారులను రక్షించినట్లు తెలిపారు. వీరిలో 116 మంది బాలురు, 9 మంది బాలికలు ఉన్నారు. రక్షించబడిన చిన్నారుల్లో 97 మంది బాల కార్మికులు, 26 మంది చదువు మానేసిన (డ్రాప్‌ఔట్) చిన్నారులు, ఒకరు భిక్షాటనలో ఉన్న చిన్నారి, ఒక బాల్య వివాహాన్ని అడ్డుకుని సంబంధిత చిన్నారిని రక్షించినట్లు తెలిపారు.ఇతర రాష్ట్రాలకు చెందిన 41 మంది చిన్నారులను కూడా గుర్తించి రక్షించినట్లు పేర్కొన్నారు. ఆపరేషన్ ముస్కాన్–XIIలో భాగంగా ఇప్పటి వరకు 54 కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. అలాగే రక్షించిన చిన్నారుల్లో 89 మందిని వారి తల్లిదండ్రులకు అప్పగించగా, 36 మందిని బాలల సంరక్షణ గృహాలకు తరలించినట్లు వెల్లడించారు. బాల కార్మికత్వం, బాల్య వివాహాలు, చిన్నారుల అక్రమ రవాణా, భిక్షాటన, పిల్లలను చదువుకు దూరం చేసే చర్యలపై జిల్లా పోలీసులు నిరంతరం ప్రత్యేక నిఘా కొనసాగిస్తున్నారని తెలిపారు.

**చిన్నారుల హక్కుల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత**

చిన్నారుల హక్కులను పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, బాల కార్మికులు లేదా ప్రమాదంలో ఉన్న చిన్నారులు కనిపించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్–100, చైల్డ్ హెల్ప్‌లైన్–1098కు సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.
జిల్లాలో ఆపరేషన్ ముస్కాన్–XIIను మరింత సమర్థవంతంగా అమలు చేస్తూ ప్రతి చిన్నారి సురక్షితమైన, విద్యతో కూడిన భవిష్యత్తు పొందేలా అన్ని శాఖలతో కలిసి కట్టుదిట్టమైన చర్యలు కొనసాగిస్తామని జిల్లా ఎస్పీ తెలిపారు.

## బీజేవైఎం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహన కార్యక్రమం

- చౌటాకూర్ మండల్ లో జాతీయ రహదారిపై విద్యార్థుల రాస్తారోకో..



**ప్రజా వాయిస్, సంగారెడ్డి :**
ఇంజనీరింగ్ విద్యార్థుల పైన అనుచిత( ఇంజనీరింగ్ విద్యార్థులు క్రిమినల్స్ గా తయారయ్యారు అప్లికేషన్ ఫామ్ నింపడం రాదు అని చేసిన ) వ్యాఖ్యలు చేసిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలకు నిరసనగా ,
బీజేవైఎం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గణేష్ కుందు గారి పిలుపు మేరకు జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజి రెడ్డి గారి ఆదేశానుసారం సంగారెడ్డి జిల్లా బీజేవైఎం అధ్యక్షులు బొర్రా ప్రవీణ్ యాదవ్, మరియు బీజేవైఎం రాష్ట్ర ట్రెజరర్ నరేన్ దేశ్ పాండే, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు చంటి ప్రభు, ఆందోల్ అసెంబ్లీ ఫీజు రియంబర్స్మెంట్ కన్వీనర్ పల్లె ప్రభుకుమార్ గౌడ్ గారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది,
కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాన్ని ఎండగడుతూ విద్యార్థులకు ఉన్న 15,000 కోట్ల బకాయిలు వెంటనే విడుదల చేయాలని , యువ డిక్లరేషన్ ఇచ్చిన అన్ని హామీలు నెరవేర్చాలని, విద్యార్థుల జీవితాలు బాగు పరుస్తా అని తెలిపి అధికారంలోకి వచ్చి , రెండున్నర సంవత్సరాలైనా హామీలు నెరవేర్చకపోగా ఈరోజు విద్యార్థులను విస్మరిస్తూ , పైగా విద్యార్థులను చదువు రాని దద్దమ్మలుగా క్రిమినల్స్ గా వ్యక్త పరుస్తూ , చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా నిరసిస్తూ బీజేవైఎం కార్యకర్తలు రేవంత్ రెడ్డి పై మండిపడ్డారు , రోడ్డుపై బైఠాయించిన బీజేవైఎం కార్యకర్తలను విద్యార్థులను పోలీసులు బలవంతంగా తరలించడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ టేక్మాల్ ప్రవీణ్ అప్ప, కంది మండల అధ్యక్షుడు గిరిధర్, చౌటాకూర్ మండలం GS పుట్టి మోహన్, వార్డ్ మెంబర్ సాయి కృష్ణ ముదిరాజ్, ఆందోల్ అసెంబ్లీ లీగల్ సెల్ కన్వీనర్ వినోద్ కుమార్ గౌడ్, బచ్చుగూడెం ప్రవీణ్ రెడ్డి, అరవింద్ పట్లోళ్ల , తెనుగు సాయి కృష్ణ, చాకలి శివకుమార్, నీరుడి నవీన్, తదితరులు పాల్గొన్నారు

## బాల్యం - బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన సామాజిక బాధ్యత

- బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనే లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రతిష్ఠాత్మక కార్యక్రమాలు
- ఆపరేషన్ స్మైల్, ఆపరేషన్ ముస్కాన్
- ఆపరేషన్ ముస్కాన్–XII ద్వారా సంగారెడ్డి జిల్లాలో 173 మంది బాల కార్మికులకు విముక్తి
- బాలలను కార్మికులుగా పనిలో పెట్టుకున్న 136 మంది యజమానులపై కేసులు నమోదు
- ఆపరేషన్ ముస్కాన్–XII విజయవంతానికి కృషి చేసిన వివిధ శాఖల అధికారులు, సిబ్బందిని అభినందించిన అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి





**ప్రజా వాయిస్ సంగారెడ్డి :**
బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనే లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతి సంవత్సరం ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నాయని, జనవరి నెలలో ఆపరేషన్ స్మైల్, జూలై నెలలో ఆపరేషన్ ముస్కాన్ పేర్లతో విస్తృత తనిఖీలు చేపట్టి బాల కార్మికులను గుర్తించి, రక్షించడం జరుగుతుందని అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి తెలిపారు. ఆపరేషన్ ముస్కాన్–XIIలో భాగంగా గత నెల జూలై 1 నుండి 31 వరకు జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన ప్రత్యేక తనిఖీలలో 173 మంది బాల కార్మికులను రక్షించడం జరిగిందని, వీరిలో 168 మంది బాలురు, 05 మంది బాలికలు ఉన్నారని తెలిపారు. బాలలను చట్టవిరుద్ధంగా పనిలో పెట్టుకున్న 136 మంది యజమానులపై కేసులు నమోదు చేసి, వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు తెలియజేశారు. రక్షించిన బాలలను సంబంధిత శాఖల సమన్వయంతో పునరావాసం కల్పించి, విద్యాభ్యాసం కొనసాగించేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. బాలల హక్కులను పరిరక్షించడం, వారికి సురక్షితమైన బాల్యాన్ని అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.
ఆపరేషన్ ముస్కాన్–XIIను విజయవంతం చేయడంలో పోలీసు శాఖ, కార్మిక శాఖ, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ, జిల్లా బాలల పరిరక్షణ విభాగం, విద్యాశాఖ, మెడికల్ డిపార్ట్మెంట్ తదితర శాఖల అధికారులు, సిబ్బంది సమన్వయం అభినందనీయం అన్నారు. 18 సంవత్సరాల లోపు వయస్సు గల పిల్లలను పనిలో పెట్టుకోవడం, వెట్టి చాకిరి చేయించడం, బలవంతంగా భిక్షాటన చేయించడం, పశువుల కాపరులుగా, కిరాణా దుకాణాలు, మెకానిక్ షాపులు, హోటళ్లు, ఇటుక బట్టీలు, పౌల్ట్రీ ఫారాలు, పరిశ్రమలు లేదా ఇతర పనులు చేయడం చట్టరీత్యా నేరమని అదనపు ఎస్పీ హెచ్చరించారు. ఇలాంటి చర్యలకు పాల్పడే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.
జిల్లాలో ఎక్కడైనా బాల కార్మికులు కనిపించినా లేదా బాలలపై వేధింపులు, దోపిడీ జరుగుతున్నట్లు తెలిసినా వెంటనే చైల్డ్ హెల్ప్‌లైన్ – 1098 లేదా డయల్–100కు సమాచారం అందించాలన్నారు. సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

## ఉద్దెమర్రి గ్రామంలో ఘనంగా ప్రారంభమైన బోనాల మహోత్సవాలు

- గటం కుండతో అమ్మవారికి ప్రత్యేక పూజలు
- ఉత్సవాల్లో పాల్గొన్న మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు దోసకాయల వెంకటేష్
- ముఖ్యఅతిథులుగా 8,9,21 వార్డు కౌన్సిలర్లు



**శామీర్ పేట / ప్రజా వాయిస్ :**
మేడ్చల్ జిల్లా మూడు చింతలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఉద్దెమర్రి గ్రామంలో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల మహోత్సవాలు శనివారం గటం కుండతో వైభవంగా ప్రారంభమయ్యాయి. గ్రామంలోని అమ్మవారి ఆలయంలో వేద మంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించి గటం కుండను ప్రతిష్ఠించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక ప్రార్థనలు చేశారు.
ఈ కార్యక్రమంలో మూడు చింతలపల్లి మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దోసకాయల వెంకటేష్, 8వ వార్డు కౌన్సిలర్ దోసకాయల లత-వెంకటేష్ 9 వ వార్డు కౌన్సిలర్ శ్రీలత-వెంకటేష్, 21 వార్డు కౌన్సిలర్ లత-భూపాల్ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ...... తెలంగాణ ప్రజల ఆరాధ్య దైవమైన అమ్మవారి ఆశీస్సులతో ప్రతి కుటుంబం సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఆదివారం జరిగే బోనాల వేడుకలను గ్రామ ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో, ఐకమత్యంతో ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు.
ఉద్దెమర్రి గ్రామ ప్రజలు సంప్రదాయ దుస్తుల్లో పాల్గొని భక్తి పారవశ్యంతో అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోగా, గ్రామమంతా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. మహిళలు బోనాలను సమర్పించేందుకు ఏర్పాట్లు చేసుకుంటుండగా, యువకులు ఉత్సవాల నిర్వహణలో చురుకుగా పాల్గొన్నారు.
ఈ సందర్భంగా గ్రామ ప్రజలందరికీ అమ్మవారి కృపాకటాక్షాలు ఎల్లప్పుడూ ఉండాలని, పంటలు సమృద్ధిగా పండాలని, గ్రామం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని నాయకులు, గ్రామ పెద్దలు కోరుకున్నారు. ఆదివారం జరిగే ప్రధాన బోనాల ఉత్సవాలకు పెద్ద ఎత్తున భక్తులు హాజరుకానున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## పచ్చని చెట్లు.. ప్రగతికి మెట్లు

- సర్పంచ్ బోయ అశోక్
- పర్వతాపూర్ గ్రామంలో ఇంటింటికీ మొక్కల పంపిణీ
- ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్క నాటాలని పిలుపు



**ప్రజా వాయిస్ షాద్ నగర్ :**
పర్యావరణానికి మణిహారమైన పచ్చని చెట్లే గ్రామాల ప్రగతికి అసలైన మెట్లని గ్రామ ప్రజలు బాధ్యతగా ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటి సంరక్షించాలని కొందుర్గ్ మండలం పర్వతాపూర్ గ్రామ సర్పంచ్ బోయ అశోక్ పిలుపునిచ్చారు కొందుర్గ్ మండలంలోని పర్వతాపూర్ గ్రామంలో హరితహారం మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని శనివారం చాలా ఘనంగా నిర్వహించారు సర్పంచ్ బోయ అశోక్ నాయకత్వంలో పంచాయతీ బృందం గ్రామంలోని ప్రతి ఇంటింటికీ వెళ్లి పర్యావరణానికి ప్రాణవాయువును అందించే మొక్కలను ప్రజలకు పంపిణీ చేశారు ఈ సందర్భంగా సర్పంచ్ బోయ అశోక్ మాట్లాడుతూ.. కుటుంబంలో ఎంతమంది సభ్యులు ఉంటే అన్ని మొక్కలను నాటి వాటిని బాధ్యతగా పెంచి పెద్దవి చేయాలని కోరారు మొక్కలు కేవలం నేటి అవసరం మాత్రమే కాదని రాబోయే తరాలకు మనం ఇచ్చే అమూల్యమైన కానుక అని స్పష్టం చేశారు పచ్చదనంతో కూడిన గ్రామాలు సకాలంలో వర్షాలు పడి, పాడి పంటలతో సకల ఐశ్వర్యాలతో విలసిల్లుతాయని వేసవిలో చల్లటి గాలిని ఆహ్లాదకర వాతావరణాన్ని అందిస్తాయని తెలిపారు.
ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ దామోదర్ రెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ కాశ జంగయ్య, వార్డు మెంబర్ మరాఠీ సురేష్, స్కూల్ టీచర్ హారిక, గ్రామ పెద్దలు, మహిళలు, యువత, గ్రామస్తులు విశేష సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. సహకరించిన అందరికీ సర్పంచ్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## లక్ష్యాల సాధనలో భద్రత ముఖ్యం

- ఆర్జీ-3, అడ్రియాల ఏరియా జీఎంలు సుంకర మధుసూదన్, నాగేశ్వరరావు



**ప్రజా వాయిస్ రామగిరి :**
సింగరేణి సంస్థ అభివృద్ధికి ఉద్యోగులందరూ భద్రతా ప్రమాణాలు పాటిస్తూ నిర్దేశిత ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలని ఆర్జీ–3 ఏరియా జీఎం సుంకర మధుసూదన్, అడ్రియాల ప్రాజెక్ట్ జీఎం కొలిపాక నాగేశ్వరరావు కోరారు. శనివారం జీఎం కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో జూలై నెల ఉత్పత్తి వివరాలను వారు వెల్లడించారు.
ఆర్జీ–3 పరిధిలో జూలై నెలకు 2.30 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యానికి గాను 1.95 లక్షల టన్నులు (85%), 21 లక్షల క్యూబిక్ మీటర్ల మట్టి వెలికితీత (OB) లక్ష్యానికి గాను 21.06 లక్షల క్యూబిక్ మీటర్లు (100%) సాధించినట్లు తెలిపారు. అలాగే 4.68 లక్షల టన్నుల బొగ్గును రవాణా చేసినట్లు పేర్కొన్నారు.
గనుల వారీగా చూస్తే.. ఓసీపీ–1 గనిలో 0.30 లక్షల టన్నుల లక్ష్యానికి గాను 1.18 లక్షల టన్నులు (394%), ఓసీపీ–2లో 2 లక్షల టన్నులకు గాను 0.76 లక్షల టన్నులు (38%) ఉత్పత్తి సాధించామన్నారు. వర్షాల వల్ల కొంత ఉత్పత్తి తగ్గినా, రాబోయే రోజుల్లో భద్రతా జాగ్రత్తలు పాటిస్తూ లక్ష్యాలను చేరుకుంటామని జీఎం తెలిపారు.

## బ్రెయిన్ స్ట్రోక్‌తో తిలక్ నగర్ వాసి మృతి:

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన కోరుకంటి చందర్



**ప్రజా వాయిస్ గోదావరిఖని :**
గోదావరిఖని నగరంలోని తిలక్ నగర్‌కు చెందిన తాండ్ర శంకర్ ఇటీవల బ్రెయిన్ స్ట్రోక్‌కు గురై అకస్మాత్తుగా మృతి చెందడం పట్ల బీఆర్ఎస్ పార్టీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు, రామగుండం మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ ఇన్చార్జ్ కోరుకంటి చందర్ శంకర్ నివాసానికి చేరుకుని శోకసంద్రంలో ఉన్న మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ఆత్మీయ ధైర్యాన్ని అందించారు. ఈ కష్ట సమయంలో పార్టీ పరంగా అన్ని విధాలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ పరామర్శ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ కర్క శ్రీనివాస్ (శీనన్న), నాయకులు పెంట రాజేష్‌తో పాటు పలువురు బీఆర్ఎస్ శ్రేణులు, నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ఆపరేషన్ ముస్కాన్ ద్వారా 314 మంది చిన్నారులకు విముక్తి

- వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత,

**ప్రజా వాయిస్ హన్మకొండ జిల్లా ప్రతినిధి :**

ఆపరేషన్ ముస్కాన్ –XII ద్వారా 314 మంది చిన్నారులను పని నుండి విముక్తి కలిగించినట్లు వరంగల్ పోలీస్ కమీషనర్ ఎన్.శ్వేత, తెలిపారు. ఇందుకు సంబంధించి వరంగల్ పోలీస్ కమిషనర్ వివరాలను వెల్లడిస్తూ చిన్నారుల ఉజ్వల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఈ గత నెల జులై 1వ తారీకు నుండి నిన్నటి రోజు వరకు చేపట్టిన 'ఆపరేషన్ ముస్కాన్–XII' కార్యక్రమం ద్వారా మొత్తం 314 మంది చిన్నారులను రక్షించబడ్డారని. ఇందులో 269 మంది బాలురు, 45 మంది బాలికలు ఉన్నారని. ఈ ఆపరేషన్ ముస్కాన్ –XII ద్వారా బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు నిబంధనల ప్రకారం వరంగల్ పోలీస్ కమిషనరేట్ లోని పారిశ్రామిక ప్రాంతాల్లో, షాపుల్లో, ఇటుక బట్టిలలో, ప్రమాదకర ప్రాంతాల్లో వరంగల్ పోలీస్ కమిషనరెట్ పరిధి లోని (9) సబ్ డివిజన్ పోలీస్ టీమ్స్ ఏర్పాటు చేసి, ఆ టీమ్స్ కు ఇంచార్జిగా (9) SIs మరియు (36) మంది సిబ్బందిని నియమించి, యాంటి హ్యూమన్ ట్రాఫికింగ్ పోలీస్ యూనిట్ సిబ్బందితో పాటు వరంగల్ హనుమకొండ జనగాం జిల్లాలకు చెందిన బాలల పరిరక్షణ విభాగం సిబ్బంది, చైల్డ్ హెల్ప్ లైన్ సిబ్బంది, కార్మిక శాఖ అధికారులు, షేర్, స్కోప్, FMM SSS స్వచ్ఛంద సంస్థల సిబ్బంది సహకారంతో బాల కార్మికులుగా మగ్గుతున్న 226 మందిని, బడి మానేసిన (డ్రాపౌట్స్) 85 మందిని, సురక్షితంగా ఆపరేషన్ ముస్కాన్ –XII టీం రక్షించి, వీరిని వరంగల్, హనుమకొండ, జనగాం జిల్లాల చైల్డ్ వెల్ఫేర్ కమిటీల ముందు హాజరు పరిచి, పిల్లలకు మరియు వారి తల్లి తండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి అప్పగించామని వీరిలో తెలంగాణేతర రాష్ట్రాలైన బీహార్, మహారాష్ట్ర, కర్ణాటక, రాజస్థాన్, ఆంధ్రప్రదేశ్, పశ్చిమ బెంగాల్, ఉత్తరప్రదేశ్, ఛత్తీస్గఢ్ మరియు అస్సాం రాష్ట్రాలకు చెందిన 130 మంది చిన్నారులు కూడా ఉన్నారని కమీషనర్ వివరించారు. నిబంధనలను ఉల్లంఘించి చిన్నారులతో పని చేయిస్తున్న యజమానులపై వరంగల్ పోలీస్ కమిషనరేట్ వ్యాప్తంగా మొత్తం 55 ఎఫ్.ఐ.ఆర్ (FIR)లు నమోదు చేసినట్లు మరియు 92 ఐఆర్ ఇన్స్పెక్షన్ రిపోర్ట్స్ లు కార్మిక శాఖ అధికారులు చేత నమోదు చేపించామని, అలాగే వివిధ పోలీస్ స్టేషన్స్ లోని జనరల్ డైరీస్ లో 118 మంది పిల్లల వివరాలను నమోదు చేపించామని కమీషనర్ తెలిపినారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ.. "పిల్లలు బడిలో ఉండాలి కానీ పనిలో కాదు. బాల్యానికి అండగా నిలవడమే ఈ ఆపరేషన్ ముఖ్య ఉద్దేశ్యం. బాలకార్మిక వ్యవస్థను ప్రోత్సహించే వారిపై కఠిన చర్యలు తప్పవు," అని హెచ్చరించారు. చిన్నారుల హక్కులను కాపాడటంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని, ఎక్కడైనా బాలకార్మికులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కమీషనర్ కోరారు. "పోలీస్, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ (WCD), చైల్డ్ వెల్ఫేర్ కమిటీ (CWC), లేబర్, మరియు ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్లతో పాటు షేర్, స్కోప్, FMM SSS స్వచ్ఛంద సంస్థలు (NGOs), చైల్డ్ లైన్ అధికారులు ఇట్టి కార్యక్రమం లో పాల్గొన్నారు .

## ఎస్ ఇటిక్యాల్ శివారులో యువకుడి దారుణ హత్య



**ప్రజా వాయిస్, సంగారెడ్డి :**
సంగారెడ్డి జిల్లా పుల్‌కల్ మండలం ఎస్.ఇటిక్యాల గ్రామ శివారులో శుక్రవారం తెల్లవారుజామున దారుణ హత్య చోటుచేసుకుంది. ముదిమాణిక్యం గ్రామానికి చెందిన మల్లికార్జునపల్లి రాజు (28.) హత్యకు గురయ్యాడు. గుర్తుతెలియని వ్యక్తులు రాజును హత్య చేసి ఉంటారని పోలీసులు అనుమానిస్తున్నారు. హత్యకు గల కారణాలు, నిందితుల వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. సమాచారం అందుకున్న జోగిపేట సీఐ అనిల్‌కుమార్ సంఘటనా స్థలాన్ని సందర్శించి పరిస్థితిని పరిశీలించారు. హత్యకు సంబంధించిన ఆధారాలను సేకరించేందుకు పోలీసులు దర్యాప్తు చేపట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సంగారెడ్డి ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. పూర్తి వివరాలు పోలీసుల విచారణ అనంతరం వెల్లడయ్యే అవకాశం ఉంది

**సంఘటన స్థలాన్ని పరిశీలించిన సీఐ...**
**సంఘటనా స్థలాన్ని పరిశీలించిన పోలీసులు**

సమాచారం అందుకున్న జోగిపేట సీఐ అనిల్ కుమార్ వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. గుర్తుతెలియని వ్యక్తులు ఈ హత్యకు పాల్పడి ఉంటారని పోలీసులు అనుమానిస్తున్నారు. హత్యకు సంబంధించిన పూర్తి వివరాలు మరియు నిందితుల ఆచూకీ కోసం పోలీసులు లోతుగా దర్యాప్తు చేస్తున్నారు.

## యూరియా ఆన్ లైన్ బుకింగ్ ల పై రైతులకు అపోహలు వద్దు



**జూలూరుపాడు, ప్రజా వాయిస్:**
యూరియా ఆన్‌లైన్ బుకింగ్ విషయంలో రైతులు సోషల్ మీడియాలో వచ్చే అపోహలను నమ్మవద్దని జూలూరుపాడు సొసైటీ చైర్మన్ కొమ్మినేని పాండురంగారావు కోరారు. ప్రస్తుతం మనకు రావలసిన పరిమాణం కంటే తక్కువ మొత్తంలో యూరియా సరఫరా కావడంతో తాత్కాలికంగా కొంత ఇబ్బంది ఏర్పడిందని ఆయన తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని సొసైటీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అధిక మొత్తంలో యూరియా కేటాయించాలని జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి విషయాన్ని తీసుకెళ్లినట్లు తెలిపారు. త్వరలో అదనపు యూరియా అందుబాటులోకి వస్తుందని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. వ్యవసాయ అధికారి దీపక్ ఆనంద్ మాట్లాడుతూ ప్రభుత్వం సూచించిన విధంగా ఆన్‌లైన్ బుకింగ్ ప్రక్రియ పారదర్శకంగా కొనసాగుతోందని తెలిపారు. రైతులు అధికారిక సమాచారాన్నే నమ్మాలని, వదంతులను విశ్వసించవద్దని కోరారు. సొసైటీ సీఈవో నరసింహారావు మాట్లాడుతూ యూరియా నిల్వలు అందిన వెంటనే బుక్ చేసుకున్న రైతులకు ప్రాధాన్యత క్రమంలో పంపిణీ చేపడతామని తెలిపారు. రైతులు సహనంతో సహకరించాలని వారు విజ్ఞప్తి చేశారు.

## లక్ష్యాల సాధనలో భద్రత ముఖ్యం

- ఆర్జీ-3, అడ్రియాల ఏరియా జీఎంలు సుంకర మధుసూదన్, నాగేశ్వరరావు

**ప్రజా వాయిస్ రామగిరి:**
సింగరేణి సంస్థ అభివృద్ధికి ఉద్యోగులందరూ భద్రతా ప్రమాణాలు పాటిస్తూ నిర్దేశిత ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలని ఆర్జీ–3 ఏరియా జీఎం సుంకర మధుసూదన్, అడ్రియాల ప్రాజెక్ట్ జీఎం కొలిపాక నాగేశ్వరరావు కోరారు. శనివారం జీఎం కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో జూలై నెల ఉత్పత్తి వివరాలను వారు వెల్లడించారు.
ఆర్జీ–3 పరిధిలో జూలై నెలకు 2.30 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యానికి గాను 1.95 లక్షల టన్నులు (85%), 21 లక్షల క్యూబిక్ మీటర్ల మట్టి వెలికితీత (OB) లక్ష్యానికి గాను 21.06 లక్షల క్యూబిక్ మీటర్లు (100%) సాధించినట్లు తెలిపారు. అలాగే 4.68 లక్షల టన్నుల బొగ్గును రవాణా చేసినట్లు పేర్కొన్నారు.
గనుల వారీగా చూస్తే.. ఓసీపీ–1 గనిలో 0.30 లక్షల టన్నుల లక్ష్యానికి గాను 1.18 లక్షల టన్నులు (394%), ఓసీపీ–2లో 2 లక్షల టన్నులకు గాను 0.76 లక్షల టన్నులు (38%) ఉత్పత్తి సాధించామన్నారు. వర్షాల వల్ల కొంత ఉత్పత్తి తగ్గినా, రాబోయే రోజుల్లో భద్రతా జాగ్రత్తలు పాటిస్తూ లక్ష్యాలను చేరుకుంటామని జీఎం తెలిపారు.



# భారీ పెట్టుబడి మోసం కేసును ఛేదించిన భద్రాద్రి పోలీసులు

- సుమారు రూ.52 కోట్ల మేర పెట్టుబడుల పేరుతో భారీ మోసం.
- నేరార్జిత ఆస్తులుగా గుర్తించిన 35 వాహనాలు స్వాధీనం.
- కేరళ రాష్ట్రంలోని పాలా ప్రాంతంలో నిందితుడిని అరెస్టు చేసిన భద్రాద్రి పోలీసులు
- విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించిన కొత్తగూడెం డిఎస్పీ ఆదినారాయణ



**ప్రజా వాయిస్ కొత్తగూడెం :**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి మండల పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసు నెం.134/2026లో ప్రధాన నిందితుడు బేతంపూడి భరత్ కుమార్‌ను అరెస్టు చేసి, అతని వద్ద నుంచి నేరార్జిత ఆస్తులుగా భావిస్తున్న 35 వాహనాలు, ఇతర చరాస్తులను స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ ఆదేశాల మేరకు కొత్తగూడెం డీఎస్పీ ఆదినారాయణ విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించడం జరిగింది. వివరాలు ఈ విధంగా భార్పాటీ శ్రీనివాసరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టగా, నిందితుడు తాను భద్రాచలం ఐటీసీ పేపర్ బోర్డ్స్‌లో లేబర్ కాంట్రాక్టర్‌గా పనిచేస్తున్నానని, తనతో భాగస్వామిగా ఉంటే కాంట్రాక్ట్ పనులు ఇప్పించి అధిక లాభాలు అందిస్తానని నమ్మబలికి పలువురు బాధితుల నుంచి సుమారు రూ.52 కోట్ల మేర పెట్టుబడుల పేరుతో మోసపూరితంగా డబ్బులు సేకరించినట్లు దర్యాప్తులో వెల్లడైంది. బాధితుల విశ్వాసాన్ని పొందేందుకు నకిలీ భాగస్వామ్య ఒప్పందాలు, తప్పుడు పత్రాలు రూపొందించి, లాభాల్లో 4 శాతం వాటా ఇస్తామని హామీలు ఇచ్చి మోసానికి పాల్పడినట్లు విచారణలో తేలిందని తెలిపారు. అలాగే బీకే నాయుడు మరియు జయ రాజేశ్వర ట్రావెల్స్ పేర్లతో సంస్థలను నిర్వహిస్తూ ఈ మోసపూరిత కార్యకలాపాలు సాగిస్తున్నట్లు గుర్తించామని కొత్తగూడెం డిఎస్పి వెల్లడించారు.అంతేకాకుండా సాంకేతిక ఆధారాలు, ఆర్థిక లావాదేవీల విశ్లేషణ ఆధారంగా నిందితుడిని కేరళ రాష్ట్రంలోని పాలా ప్రాంతంలో అరెస్టు చేసి, ట్రాన్సిట్ వారెంట్‌పై జిల్లాకు తీసుకువచ్చి పోలీసు కస్టడీలో విచారించినట్లు తెలిపారు. విచారణలో భాగంగా నేరార్జిత ఆస్తులుగా భావిస్తున్న 6 బస్సులు, ఒక వాటర్ ట్యాంకర్ లారీ,3 ట్రాక్టర్లు, 2 వ్యవసాయ పరికరాలు,7 కార్లు, 14 ద్విచక్ర వాహనాలు,2 ట్రైలర్లు కలిపి మొత్తం 35 వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.అదేవిధంగా బాధితుల నుంచి మోసపూరితంగా సేకరించిన డబ్బుతో భద్రాచలంలోని రాజీవ్‌నగర్ కాలనీలో ఒక మూడు అంతస్తుల భవనం, ఒక ప్లాట్ కొనుగోలు చేసినట్లు గుర్తించినట్లు తెలిపారు. ఈ కేసులో ఆర్థిక లావాదేవీలు, బ్యాంకు ఖాతాలు, సంబంధిత పత్రాల పరిశీలన కొనసాగుతోందని తెలిపారు. మరిన్ని బాధితులను గుర్తించడం, నేరార్జిత ఆస్తులను గుర్తించి స్వాధీనం చేసుకోవడం, పూర్తి మనీ ట్రైల్‌ను వెలికితీసే దిశగా దర్యాప్తు కొనసాగుతోందన్నారు.అధిక లాభాలు వస్తాయని, తక్కువ సమయంలో పెట్టుబడికి రెట్టింపు లేదా భారీ రాబడులు వస్తాయని చెప్పే వ్యక్తులు లేదా సంస్థలను గుడ్డిగా నమ్మి డబ్బులు పెట్టవద్దని ప్రజలకు సూచించారు. ఆకర్షణీయమైన హామీలు, నకిలీ పత్రాలు, తప్పుడు ఒప్పందాలతో మోసగాళ్లు ప్రజలను మభ్యపెడుతున్నందున ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని కోరారు. అనుమానాస్పద పెట్టుబడి పథకాలపై సమాచారం తెలిసినా లేదా మోసానికి గురైనా వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు. ప్రజల అప్రమత్తతతోనే ఇటువంటి ఆర్థిక నేరాలను సమర్థవంతంగా అరికట్టవచ్చని తెలిపారు.ఈ కేసును ఛేదించడంలో కృషి చేసిన లక్ష్మీదేవిపల్లి పోలీసు సిబ్బందిని, జిల్లా టాస్క్ ఫోర్స్ పోలీసులను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అభినందించారని కొత్తగూడెం డిఎస్పి ఆదినారాయణ విలేకరుల సమావేశంలో తెలియజేశారు.




# అన్ని దానాలకన్నా అన్నదానమే మిన్న

- మాజీ జెడ్పీటీసీ డా. అయిల రమేష్.
- జన్మదినం సందర్భంగా వికలాంగులకు అన్నదానం చేసిన తాటిపల్లి భూపతి



**ప్రజా వాయిస్, సుల్తానాబాద్ :**

అన్ని దానాలకన్నా అన్నదానమే గొప్పదని సుల్తానాబాద్ మాజీ జెడ్పీటీసీ డా. అయిల రమేష్, తుమ్మ రాజ్ కుమార్ లు అన్నారు. సుల్తానాబాద్ పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త తాటిపల్లి భూపతి జన్మదినాన్ని పురస్కరించుకుని శనివారం స్థానిక మానసిక వికలాంగుల కేంద్రంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వికలాంగులకు భోజనంతో పాటు పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డా. అయిల రమేష్ మాట్లాడుతూ, పుట్టినరోజులు, వివాహ వార్షికోత్సవాలు వంటి శుభ సందర్భాల్లో హంగులు, ఆర్భాటాలకు దూరంగా ఉండి పేదలకు, నిరుపేదలకు, మానసిక వికలాంగులకు సేవ చేయడం ఎంతో అభినందనీయమన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరూ ఇలాంటి సేవా కార్యక్రమాలను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు రావాలని యువ సంకల్ప ఫౌండేషన్ అధ్యక్షులు తుమ్మ రాజ్ కుమార్ పిలుపునిచ్చారు.అనంతరం తాటిపల్లి భూపతికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కందుకూరి ప్రకాష్‌రావు, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కొమురవెల్లి భాస్కర్, శివనాత్రి ప్రసాద్, రమేష్, నందాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఆశ్రమ పాఠశాలల ఉపాధ్యాయులకు ఐదు రోజుల శిక్షణ ముగింపు

**ప్రజా వాయిస్ ఆసిఫాబాద్ :**

కుమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆసిఫాబాద్, మంచిర్యాల ఆశ్రమ పాఠశాలల ఉపాధ్యాయులకు నిర్వహించిన ఐదు రోజుల విషయాల వారీ శిక్షణ కార్యక్రమం శనివారం ముగిసింది.ముగింపు కార్యక్రమంలో ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి మంద మకరందు ఉపాధ్యాయులతో మాట్లాడారు. వృత్తి నైపుణ్యాలను నిరంతరం మెరుగుపరచుకుంటూ ఆధునిక బోధనా విధానాలను తరగతి గదిలో అమలు చేయాలని సూచించారు. గిరిజన విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని, శిక్షణలో నేర్చుకున్న అంశాలను ఆచరణలో పెట్టి విద్యార్థుల అభ్యాస ఫలితాలను మెరుగుపరచాలని పేర్కొన్నారు. పఠనం, రచన, గణితంతో పాటు విద్యార్థుల్లో ఆలోచనా శక్తి, సృజనాత్మకత పెంపొందించేలా బోధన సాగించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ జాదవ్ అంబాజీ, డిప్యూటీ డిఈఓ గోడం చందన్, పీఎంఆర్సీ ఏసీఎంఓ పూర్క ఉద్ధవ్, మంచిర్యాల ఏసీఎంఓ లక్సయ్య, జీసీడీఓ కొట్నాక్ శకుంతల, జిల్లా క్రీడల అధికారి మాడావి శేఖు, కోర్సు డైరెక్టర్ కోడెం రవీందర్‌తో పాటు ప్రధానోపాధ్యాయులు, రిసోర్స్ పర్సన్లు, శిక్షణ సమన్వయకర్తలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రపంచ ఆదివాసీ దినోత్సవం ఘనంగా నిర్వహించాలని నిర్ణయం

**ప్రజా వాయిస్ ఆసిఫాబాద్ :**




ఆసిఫాబాద్ జిల్లా ప్రపంచ ఆదివాసీ దినోత్స... చేందుకు కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లా కేం... శనివారం సన్నాహక సమావేశం జరిగింది. ... డైరెక్టర్ జాదవ్ అంబాజీ అధ్యక్షతన సమ... దినోత్సవం ఆదివాసీల చరిత్ర, సంస్కృతి, స... ప్రాముఖ్యమైన సందర్భంగా జాదవ్ అంబా... వ్యాప్తంగా ఐక్యతతో, సంప్రదాయబద్ధంగా నిర్వహించి ఆదివాసీ సమాజ ఐకమత్యాన్ని చాటాలని పిలుపునిచ్చారు. కార్యక్రమం విజయవంతం కావడానికి ఆదివాసీ సంఘాలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, యువత సమన్వయంతో పాల్గొని సహకరించాలని కోరారు.సమావేశంలో నిర్వహించాల్సిన కార్యక్రమాలపై చర్చించి, అందరూ సమిష్టిగా కృషి చేయాలని నిర్ణయించారు. రాజ్ గోండ్ సేవా సమితి జాతీయ అధ్యక్షులు సిడాం అర్జు మాస్టర్, ఆసిఫాబాద్ మండల సార్ మేడి జ్ఞానేశ్వర్, ప్రధాన్ పురోహిత్ సంఘం జిల్లా మాజీ అధ్యక్షులు పెందూర్ సుధాకర్, వెంకటేష్, పీఎంఆర్సీ ఏసీఎంఓ పూర్క ఉద్ధవ్, జీసీడీఓ కొట్నాక్ శకుంతల, జిల్లా క్రీడల అధికారి మాడావి శేఖు తదితరులు పాల్గొన్నారు.

# ఒక్కే ఒక ప్రాయాణం... చేరాలిరా క్షేమంగా గమ్యం...

- తెలంగాణ సాంస్కృతిక సారథి టీం పాట రూపంలో ప్రదర్శన
- కొడిపల్లి ఎస్ ఐ అమర్ ఆధ్వర్యంలో బస్టాండ్ వద్ద అవగాహన కార్యక్రమం

**కొడిపల్లి ప్రజా వాయిస్ :**

మెదక్ జిల్లా మండల కేంద్రంలో శనివారం రోజు ఉదయం తెలంగాణ సాంస్కృతిక సారథి మెదక్ జిల్లా టీం ఆధ్వర్యంలో ప్రజలకు రోడ్డు భద్రత విషయంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రయాణికులు రోడ్డు ఎక్కే ముందు తీసుకోవాల్సిన తగు జాగ్రత్తల గురించి పాట రూపంలో వివరించారు. ఎస్ ఐ ఆర్ ప్రాముఖ్యత, ప్రజాస్వామ్యంలో ఓటు ప్రాధాన్యత, ఓటు ప్రాముఖ్యత 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఫామ్ నింపి ఇవ్వాలి, వాతావరణం కారణంగా ఆరుతడి పంటలు వేసుకోవాలనే, తదితర అంశాలపై వారు పాట రూపంలో ప్రజలకి వివరించారు. అనంతరం ఎస్ ఐ అమరేందర్ మాట్లాడుతూ.... ప్రయాణికులు రోడ్డు భద్రత విషయంలో తీసుకోవాల్సిన తగు అంశాలపై వివరించారు. ప్రయాణికులు రోడ్డుపై వాహనాలు నడిపేటప్పుడు వాహనానికి సంబంధించిన అన్ని పత్రాలను వెంట తీసుకురావాలని అన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పక ధరించాలి, కారులో ప్రయాణించే ప్రయాణికులు సీట్ బెల్ట్ తప్పక పెట్టుకోవాలని అన్నారు. మద్యం సేవించి ఎట్టి పరిస్థితిలో వాహనాలు నడపరాదు, మైనర్ బాల బాలికలకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రుల పై చట్టరీత్యా కేసు నమోదు చేస్తామన్నారు. రాంగ్ రూట్ లో వాహనాలు ఎట్టి పరిస్థితుల్లో నడపరాదు. అతివేగం ప్రాణానికి హానికరం,వాహనాలు అతివేగంగా అజాగ్రత్తగా నడిపి ఎదుటివారికి ఇబ్బంది కలిగించడమే కాకా ప్రమాదాలకు గురి కావద్దు అన్నారు. మిమ్మల్ని నమ్ముకొని తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, భార్య పిల్లలు ఉంటారు. మీరు నడిపే అజాగ్రత్త వల్ల నిండు ప్రాణాలు పోయి కుటుంబం రోడ్డున పడే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారథి మెదక్ జిల్లా సభ్యులు కొమ్ముల శేఖర్ గౌడ్, నేనావత్ మదన్ సింగ్, శివొళ్లకృష్ణ, కారంగుల మాధవి, ధరావత్ రాజు,డిక్కొండ భాస్కర్, తండా బిక్షపతి, తోపాటు పోలీస్ సిబ్బంది, ప్రయాణికులు తదితరులు పాల్గొన్నారు.



# అనుమతి లేని సభలకు చెక్.. నెల రోజులు "30 పోలీస్ యాక్ట్!

- ఆగస్టు 31 వరకు 30 పోలీస్ యాక్ట్ అమలు
- నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన కఠిన చర్యలు: ఎస్పీ సునితారెడ్డి

**ప్రజా వాయిస్.. వనపర్తి జిల్లా :**



వనపర్తిజిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణే లక్ష్యంగా ఆగస్టు 1 నుంచి 31 వరకు 30 పోలీస్ యాక్ట్–1861 అమల్లో ఉంటుందని జిల్లా ఎస్పీ సునితారెడ్డి తెలిపారు. ముందస్తు పోలీసు అనుమతి లేకుండా బహిరంగ సభలు, ర్యాలీలు, ధర్నాలు, నిరసనలు, ఊరేగింపులు, భారీ సమావేశాలు నిర్వహించరాదని స్పష్టం చేశారు. ప్రజల సాధారణ జీవనానికి అంతరాయం కలగకుండా, అవాంఛనీయ సంఘటనలను నివారించేందుకు ఈ చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. నిబంధనలను ఉల్లంఘించే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఏ సంస్థ, సంఘం లేదా వ్యక్తి బహిరంగ కార్యక్రమాలు నిర్వహించాలనుకుంటే సంబంధిత పోలీసు అధికారుల నుంచి ముందస్తు అనుమతి తప్పనిసరిగా పొందాలని సూచించారు. చట్టాలను గౌరవించడం ప్రతి పౌరుడి బాధ్యత అని, ప్రజల సహకారంతోనే జిల్లాలో ప్రశాంత వాతావరణాన్ని మరింత బలోపేతం చేయగలమని ఎస్పీ పేర్కొన్నారు.

# పెంట్లవెల్లి ఆర్ఎంపీ డాక్టర్ దారుణ హత్య

**కంట్లో కారం చల్లి వేట కొడవళ్ళతో నరికి హత్య**

**ప్రజా వాయిస్.. వనపర్తి జిల్లా :**

నాగర్ కర్నూల్ జిల్లాలో ఓఆర్ఎంపీ డాక్టర్ దారుణ హత్యకు గురయ్యాడు. ఈ సంఘటన పెంట్లవెల్లి మండల కేంద్రంలో కలకలం రేపింది.శుక్రవారం రాత్రి 8:30 గంటల సమయంలో డాక్టర్ వెంకటేశ్వర్లు(55) దారుణ హత్యకు గురైన సంఘటనతో పెంట్లవెల్లి మండల కేంద్రంలోని దుకాణాలు భయంతో మూతపడ్డాయి. హత్యకు సంబంధించి గ్రామస్తుల ప్రాథమిక సమాచారం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. కర్నూలు జిల్లా పగడాల గ్రామానికి చెందిన డాక్టర్ మల్లయ్య (55) వృత్తిరీత్యా ఆర్ ఎంపీ వైద్యుడు. గత 20 ఏళ్ల క్రితం పెంట్లవెల్లికి భార్య పిల్లలతో వలస వచ్చి ఇక్కడే స్థిరపడ్డాడు. శుక్రవారం రాత్రి 8:30 గంటల సమయంలో మల్లయ్య తన క్లినిక్ లో ఉండగా ఇద్దరు మహిళలు, మరో ఇద్దరూ పురుషులు కలిసి తమకు ఆరోగ్యం బాగా లేదన్న సాకుతో వచ్చి తమ వెంట తెచ్చుకున్న కారం పొడి కళ్ళ లో చల్లారు. దీంతో అగంతకులు ఆగకుండా క్లినిక్ ముందున్న మెయిన్ రోడ్డు పైకి లాకొచ్చి గొంతు పై వేట కొడవళ్ళతో విచక్షణా రహితంగా నరికారు. దీంతో మల్లయ్య అక్కడికక్కడే రక్తపు మడుగులో పడి ప్రాణాలు విడిచాడు. ఇదే భూ తగాదాలపై ఇవాళ కొల్లాపూర్ కోర్టుకు వెళ్ళి వచ్చినట్లు గ్రామస్తులు చెబుతున్నారు.ఈ సంఘటనతో భయాందోళనతో ఆ ప్రాంతమంతా నిర్మానుష్యంగా మారింది. సంఘటన స్థలానికి పోలీసులు వచ్చి ప్రాథమిక విచారణ చేపట్టారు.

# చేగుంట లో 16 గ్యాస్ సిలిండర్లు స్వాధీనం, అక్రమ దందా

**ఆగస్ట్ 01 (ప్రజా వాయిస్) చేగుంట :**

చేగుంట మండల కేంద్రంలోని గల మక్క రాజుపేట చౌరస్తా లొ ఉన్న ముడు గ్యాస్ రీఫిల్లింగ్ కేంద్రాలపై జిల్లా సివిల్ సప్లై అధికారులు కస్మాత్తుగా దాడులు నిర్వహించారు. మూడు దుకాణాల్లో తనిఖీలు చేపట్టి 16 సబ్సిడీ గ్యాస్ సిలిండర్లనుస్వాధీనం చేసుకున్నారు. అనంతరం ముగ్గురు దుకాణ యజమానులపై కేసులు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించనున్నారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ మండలం లొ ఏవైరైనా అక్రమ గ్యాస్ రీఫిల్లింగకు పాల్పడితే వారి పై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని సివిల్ సప్లై ఇన్స్పెక్టర్తా టి నర్సింలు తెలిపారు.

# తెలంగాణ సంస్కృతికి ప్రతీక బోనాల పండుగ

- గంగా జమున తహజీబ్ సంస్కృతిని కొనసాగించాలి
- రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డి
- 43 ఆలయాలలో బోనాల పండుగ నిర్వహణకు రూ. 17.43 లక్షల ఆర్థిక సహాయం, చెక్కుల పంపిణీ

**ప్రజా వాయిస్.. వనపర్తి జిల్లా :**




బోనాల పండుగ తెలంగాణ సంస్కృతికి ప్రతీక అని బోనాల పండుగను ప్రశాంతంగా, ఆహ్లాదకర వాతావరణంలో జరుపుకోవాలని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలోని 43 ఆలయాలలో బోనాల పండుగ నిర్వహణ కోసం రాష్ట్ర ప్రభుత్వం తరపున ఆర్థిక సహాయం కింద రూ. 17.43 లక్షల చెక్కులను జిల్లెలగూడ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో స్థానిక ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి తో కలిసి చిన్నారెడ్డి శనివారం ఆలయ కమిటీలకు అందజేశారు.

**ఈ సందర్భంగా చిన్నారెడ్డి మాట్లాడుతూ**

గ్రామ దేవతల దీవెనల కోసం ప్రతి ఏటా బోనాల పండుగను ఘనంగా నిర్వహించడం తెలంగాణలో తరతరాలుగా ఆనవాయితీగా వస్తోందని పేర్కొన్నారు. బోనం అంటే భోజనం అని అన్ని రకాల ఆహార పదార్థాల వంటకాలతో గ్రామ దేవతలకు బోనం సమర్పించడం తెలంగాణలో ప్రత్యేకమని చిన్నారెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గంగ, జమున ,తహజీబ్ సంస్కృతిని కొనగ కొనసాగించాలని అన్ని మతాలు అన్ని వర్గాలు కలిసిమెలిసి ఐక్యమత్యంతో ముందుకు సాగి రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి కోసం కృషి చేయాలని చిన్నారెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు చల్లా నర్సింహా రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కేఎల్ఆర్, మాజీ మేయర్ పారిజాతా రెడ్డి, తెలుగు విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ నిత్యానందరావు, స్థానిక నాయకులు కొండారెడ్డి, చేవెళ్ల జనార్దన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పరకాల ప్రజల ప్రాణాలతో ప్రభుత్వం చెలగాటమా?

**బీజేపీ పరకాల పట్టణ శాఖ అధ్యక్షులు గాజుల నిరంజన్**

**ప్రజా వాయిస్ హన్మకొండ /పరకాల :**





పరకాల ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు అందుబాటులో లేకపోవడంతో గర్భిణి మహిళ అంబులెన్స్‌లో ప్రసవించడం అత్యంత బాధాకరమైన ఘటనఅని బిజెపి పరకాల పట్టణ శాఖ అధ్యక్షులు గాజుల నిరంజన్ అన్నారు 108 అంబులెన్స్ ఈఎంటీ భాస్కర్, పైలట్ అర్జున్ సమయస్ఫూర్తితో వ్యవహరించి తల్లి, శిశువు ప్రాణాలను కాపాడడం అభినందనీయం.★

, పరకాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో నిర్మిస్తున్న 100 పడకల నూతన ప్రభుత్వ ఆసుపత్రిని ఎన్నిసార్లు సంబంధిత అధికారులకు, ప్రజాప్రతినిధులకు విజ్ఞప్తి చేసినప్పటికీ నేటికీ ప్రారంభించకపోవడం తీవ్ర నిర్లక్ష్యానికి నిదర్శనం. అలాగే పరకాల ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు సమయానికి అందుబాటులో లేకపోవడం, పర్యవేక్షణ లోపించడం వల్ల పేద ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అత్యవసర పరిస్థితుల్లో కూడా సరైన వైద్య సేవలు అందక ప్రజలు ప్రాణాల మీదకు తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రభుత్వం ఇకనైనా స్పందించి వెంటనే 100 పడకల ఆసుపత్రిని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలి. ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు, సిబ్బంది విధుల్లో తప్పనిసరిగా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలి. లేనిపక్షంలో పరకాల ప్రజల తరఫున భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

# సదరం ధృవీకరణ పత్రాల జారీ వేగవంతం చేయాలి కమిషనర్ దివ్య దేవరాజన్



**ప్రజా వాయిస్ కగజ్ నగర్ :**

ఆసిఫాబాద్ జిల్లా దివ్యాంగులకు సదరం వైకల్య ధృవీకరణ పత్రాల జారీ ప్రక్రియను వేగవంతం చేసి, పెండింగ్ దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ దివ్య దేవరాజన్ ఆదేశించారు. శనివారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

ప్రస్తుతం సదరం ధృవీకరణ పత్రాల జారీకి సగటున 75 రోజులు పడుతుండగా, దీన్ని 30 రోజులకు తగ్గించేలా ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని సూచించారు. గిరిజన, మారుమూల ప్రాంతాల దివ్యాంగుల కోసం మండల స్థాయిలోనే ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించాలని, జిల్లా ఆసుపత్రులకు రాలేని వారికి రవాణా సౌకర్యం కల్పించేందుకు చేయూత, అడ్మిన్ ద్వారా నిధులు మంజూరు చేస్తామని తెలిపారు. ఆసిఫాబాద్ జిల్లాలో ఆర్టీసీ–సదరం కేంద్రం పునరుద్ధరణ కోసం 43 లక్షల రూపాయలు మంజూరు చేసినట్లు, త్వరలో విడుదల చేస్తామని పేర్కొన్నారు. దివ్యాంగ చిన్నారులందరికీ 100 శాతం ధృవీకరణ పత్రాలు అందేలా ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు.

జిల్లా అదనపు కలెక్టర్ యువరాజ్ మర్మాట్ సమావేశంలో పాల్గొన్నారు. మొబైల్ మెడికల్ బృందాల ద్వారా గిరిజన ప్రాంతాల్లో ప్రత్యేక శిబిరాలు నిర్వహిస్తామని, పెండింగ్ దరఖాస్తులను వేగంగా పరిష్కరిస్తామని తెలిపారు. కార్యక్రమంలో డీపీఎం రామకృష్ణ, ప్రభుత్వ ఆసుపత్రి పర్యవేక్షకులు తదితరులు పాల్గొన్నారు.

# పాలకుర్తిలో కుక్కల బెడద.. ప్రజల్లో భయాందోళన

**కుక్కల నియంత్రణకు తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రజల విజ్ఞప్తి**

**ప్రజా వాయిస్/పాలకుర్తి :**



జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలో వీధి కుక్కల బెడద రోజురోజుకూ పెరుగుతుండడంతో ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రధాన వీధులు, కాలనీలు, పాఠశాలల పరిసరాల్లో గుంపులుగా సంచరిస్తున్న కుక్కలతో చిన్నారులు, వృద్ధులు, ద్విచక్ర వాహనదారులు భయాందోళనకు గురవుతున్నారు. కుక్కల దాడులతో ప్రజలకు గాయాలయ్యే ప్రమాదం ఉండటంతో పాటు, రోడ్లపై అకస్మాత్తుగా పరుగులు తీయడం వల్ల వాహన ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని స్థానికులు పేర్కొంటున్నారు. ముఖ్యంగా రాత్రివేళల్లో కుక్కల గుంపుల సంచారం మరింత ఇబ్బందికరంగా మారిందని చెబుతున్నారు. కుక్కల సంఖ్యను నియంత్రించేందుకు గ్రామపంచాయతీ అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని వీధుల్లో చెత్తాచెదారం పేరుకుపోకుండా పారిశుధ్య చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. కుక్కలకు ఆహారం దొరికే ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు, ప్రమాదకరంగా మారిన కుక్కలను గుర్తించి జంతు సంక్షేమ నిబంధనలు, ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా నియంత్రణ చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా కుక్కల నియంత్రణ, పశువైద్య చర్యలు, పారిశుధ్య నిర్వహణపై అధికారులు సమన్వయంతో ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.